LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,208 | పేజీలు -12 | ఆదివారం - 23 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది: డొనాల్డ్ ట్రంప్

సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు



విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి

టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ

డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక



### మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు.. క్రికెట్ పై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కుమారుడు దేవాన్ష్‌తో ప్రతి ఆదివారం క్రికెట్ ఆడతానన్న మంత్రి లోకేశ్
- విశాఖ చంద్రంపాలెం స్కూల్లో రూ. 6.48 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొత్తగా నిర్మించిన క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టుల ప్రారంభోత్సవం
- విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి



★ వెలిగొండపై సీఎం చంద్రబాబు

★ ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి

★ కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు

★ గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని సీఎం చంద్రబాబు విమర్శ

★ ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితుల హర్షం

అమరావతి: మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా

# తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి

- యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలి
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి
- తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు



హైదరాబాద్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య మిగతా 2 లో

## షెహబాజ్‌కు ముప్పేట ముప్పు.. పాక్ రాజకీయాల్లో కొత్త సమరం!

షెహబాజ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి



- పీపీపీ ప్రభుత్వ బిల్లులకు మద్దతు నిలిపివేస్తామని హెచ్చరిక
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికలపై పీపీపీ న్యాయపోరాటానికి సిద్ధం
- కొత్త రాష్ట్రాల అంశంపైనా మిత్రపక్షాల మధ్య విభేదాలు



### జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్? కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?

- రేవంత్ రెడ్డి అమెరికా టూర్‌కు కేంద్ర అనుమతి నిరాకరణ
- జేడీ వాన్స్, మమ్దానీలతో సమావేశానికి రేవంత్ ప్లాన్ చేసినట్లు సమాచారం
- ఆ విషయాన్ని విదేశాంగ శాఖకు వెల్లడించలేదని సమాచారం

## గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో

# 30 వేల మంది చనిపోయారు

### మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు

- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలి
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తాం
- ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?: సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ఫ్లంబర్లతో దిద్దించారని ఆరోపణ



అమరావతి: మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు మిగతా 2 లో



### ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి
- హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఇది మరింత బలం

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

# 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన ప్రత్యేక దృష్టి

- మంత్రులు, ఎంపీలతో జనసేన కమిటీ.. స్థానిక ఎన్నికలే లక్ష్యం
- ఎన్నికల వ్యూహాలు, మార్గదర్శకాల రూపకల్పన బాధ్యత
- కమిటీలో మంత్రి దుర్గేష్, ఎంపీ బాలశౌరికి చోటు



అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మిగతా 2 లో



### రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై.. ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

లాంచ్ వెహికల్స్ తయారీ నుంచి క్రమంగా తప్పుకోనున్న ఇస్రో

ప్రైవేట్ రంగానికి రాకెట్ల తయారీ, ఉత్పత్తి బాధ్యతలు

ఎస్ఎస్ఎల్‌వీ టెక్నాలజీ, ఉత్పత్తి హక్కులు ఇప్పటికే హెచ్ఏఎల్‌కు బదిలీ

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

### అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్ని కూల్చేస్తాం

- ఇక ఎవరిని ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి
- 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం
- ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం



హైదరాబాద్: ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్ని కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ అత్యుత్తమ విద్యా సంస్థలకు ఉన్న అవకాశాలను వివరించి, ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కేంబ్రిడ్జ్ ప్రతినిధులను ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు జైదీప్ ప్రభు గారు, వెంకట సిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అవకాశాలపై సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, యువ పారిశ్రామికవేత్తల ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఇది మరింత బలం చేకూర్చనుంది.

# జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్? కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీలతో భేటీలు కూడా ఆయన పర్యటనలో భాగంగా ఉండటమే ఇందుకు కారణంగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపినట్లు ఎన్డీటీవీ పేర్కొంది. అమెరికా, బ్రిటన్ పర్యటనలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి కోరింది. బ్రిటన్ పర్యటనకు అంగీకరించిన కేంద్రం అమెరికా టూర్‌కు మాత్రం అనుమతి నిరాకరించింది. అమెరికా పర్యటనలో జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీలను ప్రతిపాదించినప్పటికీ.. ఈ కార్యక్రమాలను విదేశాంగ శాఖతో చర్చించలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా సమాచారం పంపలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే ముందు ముఖ్యమంత్రి వంటి ప్రజాప్రతినిధుల ప్రతిపాదిత కార్యక్రమాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుంది. పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమాలు ఉన్నాయా? అన్నది పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తుంది. ఈ అంశంపై శుక్రవారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని, అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలు కొన్ని ప్రమాణాలకు తగినవిగా ఉండాలని స్పష్టం చేశారు. అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణాలు సరిపోలకపోవడంతో అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. అమెరికాలో తెలుగు ప్రజల సంఖ్య భారీగా ఉండటంతో రేవంత్‌రెడ్డి పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. అమెరికాలోని భారతీయ అమెరికన్లలో తెలుగు సమాజం సుమారు 14 శాతం ఉంటుందని, 12 లక్షలకు పైగా తెలుగు ప్రజలు అక్కడ ఉన్నారని సమాచారం. అయితే ఈ వ్యవహారం తెలంగాణలో రాజకీయ వివాదానికి దారితీసింది. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించి, బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే కేంద్ర ప్రభుత్వ వర్గాలు మాత్రం ఈ నిర్ణయం రాజకీయ కక్షతో తీసుకున్నది కాదని, కేవలం సాంకేతిక అంశాల ఆధారంగానే అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు చెబుతున్నాయి.

# మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు.. క్రికెట్ పై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని, ప్రతి ఆదివారం తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి రెండు, మూడు గంటల పాటు తప్పనిసరిగా క్రికెట్ ఆడతానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అంతకంటే ఎక్కువ సమయం ఇవ్వరంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు విరిసాయి. విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ తన క్రికెట్ ఇష్టాన్ని బయటపెట్టారు. ఈ పర్యటనలో భాగంగా పాఠశాలలో రూ. 6.48 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తగా నిర్మించిన క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్‌తో పాటు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవాల అనంతరం మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసిపోయారు. వారితో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పాఠశాలకు రావడం ఇది మూడోసారని, వచ్చిన ప్రతిసారి భారీ వర్షం కురుస్తుందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఈ స్కూల్ పేరు వింటేనే నాకు వాన గుర్తొస్తుంది. నా నియోజకవర్గం మంగళగిరిలోని స్కూల్‌కు కూడా ఈ స్కూల్ మాదిర్లు వెళ్లేదేలు" అని ఆయన అనడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రాక సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# షెహబాజ్‌కు ముప్పేట ముప్పు.. పాక్ రాజకీయాల్లో కొత్త సమరం!

ఢిల్లీ: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి రాజకీయ ఒత్తిడి పెరుగుతోంది. కీలక మిత్రపక్షమైన 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ' (పీపీపీ)తో విభేదాలు ముదురుతుండగా, ప్రతిపక్షాలు ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నాయి. మరోవైపు మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వైద్య చికిత్స వ్యవహారం కూడా ప్రభుత్వాన్ని చిక్కుల్లోకి నెడుతోంది. ఆగస్టు 18న ఇమ్రాన్‌ను అడియాలా జైలు నుంచి రెండు రోజుల్లో ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ప్రభుత్వం ఈ ఉత్తర్వులపై పునఃసమీక్ష కోరింది. భద్రతా కారణాలతో షిఫాకు బదులుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పిమ్స్ ఆసుపత్రికి తరలించింది. వైద్య పరీక్షల తర్వాత కొన్ని గంటల్లోనే మళ్లీ జైలుకు పంపింది. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటించలేదంటూ ఇమ్రాన్ కుటుంబం, పీటీఐ ఆరోపించాయి. ఈ వ్యవహారం కోర్టు ధిక్కార కేసుకు దారితీసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో పీపీపీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ ప్రభుత్వం తీరుపై కఠిన వైఖరి తీసుకున్నారు. తమ అభ్యంతరాలను పరిష్కరించే వరకు సెనేట్, జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ బిల్లులకు మద్దతు ఇవ్వబోమని ప్రకటించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించిన పీపీపీ.. ఫలితాలను న్యాయస్థానంలో సవాల్ చేయాలని నిర్ణయించింది. కొత్త రాష్ట్రం ఏర్పాటుపైనా విభేదాలు తలెత్తాయి. విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం లేకుండా ప్రభుత్వం ముందుకు సాగొద్దని బిలావల్ స్పష్టం చేశారు. మరోవైపు ప్రతిపక్షాలు కూడా ఐక్యంగా కదులుతున్నాయి. జేయూఐ-ఎఫ్ అధినేత మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ నేతృత్వంలో ఉమ్మడి పార్లమెంటరీ వ్యూహంపై చర్చలు సాగుతున్నాయి. సోమవారం కీలక ప్రతిపక్ష సమావేశం జరగనుంది. పీపీపీ మద్దతు దొరికితే షెహబాజ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం దిశగా పరిణామాలు వేగంగా మారే అవకాశముంది.

# రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై.. ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. బిజినెస్ టుడే నిర్వహించిన ఇండియా ఏ 100 ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

# నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

మొదటి పేజి తరువాయి

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా రూ.250 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

48 రోజుల్లోనే రూ.768 కోట్ల పరిహారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 రోజుల్లోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. మూడు విడతల్లో మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు అందించగా, శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు సీఎం చేతుల మీదుగా అందజేశారు. నిర్వాసితులకు ఇంకా రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తయితే 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుంది.

### గత ప్రభుత్వ డ్రామాలతోనే ఆలస్యం: సీఎం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "1996లో నేనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేశాను. ఇప్పుడు 2026లో నా చేతుల మీదుగానే ప్రారంభించడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి మొదటి దశ పనులు పూర్తి చేశాం" అని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్నా, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీరు రాకపోయినా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. "వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2021లోనే పూర్తి కావాల్సింది. కానీ గత పాలకుల డ్రామాల వల్ల ఆలస్యమైంది. వారు రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేశారు. అయినా 'సూపర్ సిక్స్' వంటి పథకాలను అమలు చేస్తూనే, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం" అని విమర్శించారు. గంగా-గోదావరి-కావేరి నదుల అనుసంధానం ద్వారా దేశంలో నీటి భద్రత సాధించవచ్చని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు గుర్తుచేశారు. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీరు అందిస్తామని, సెప్టెంబరులో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు తమ ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

### పరిహారంపై నిర్వాసితుల హర్షం

ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమను ఇబ్బందులు పెట్టిందని, కూటమి ప్రభుత్వం ఆదుకుందని రైతు కాశిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ప్రారంభించడం సంతోషంగా ఉందని మరో నిర్వాసితుడు బోగం శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం తమకు పూర్తి పరిహారం అందించి, కాలనీల్లో మంచి వసతులు కల్పించిందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

హైదరాబాద్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు, రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లోవాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' విజన్‌ను వారికి సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలు, చేపడుతున్న చర్యలను వివరించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తమ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కీలక సమావేశంలో సీఎం కార్యాలయ సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం కింద విదేశీ విశ్వవిద్యాలయాలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ఆయన సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్, తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉన్న అవకాశాలు, వాటికి లభించే ప్రయోజనాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్యానికి ఉన్న పలు అవకాశాలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను తెలంగాణ బృందం ఆహ్వానించింది. అనంతరం ముఖ్యమంత్రి గారు చారిత్రక సోమర్‌విల్ కాలేజీని సందర్శించారు. ఈ కాలేజీలో విద్యాభ్యాసం చేసిన దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారి చిత్రపటాన్ని తిలకించారు. 2002లో సోనియా గాంధీ ఈ చిత్రపటాన్ని సోమర్‌విల్ కాలేజీకి బహూకరించిన విషయం తెలిసిందే. అనంతరం ముఖ్యమంత్రి, అక్కడే జీఎంఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న యుటిలిటా బౌల్‌ను సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి గారితో కలిసి అక్కడి సమగ్ర క్రీడా సదుపాయాలను పరిశీలించారు. ఈ ప్రాంగణంలో గోల్ఫ్ కోర్స్‌తో పాటు వివిధ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, హోటల్ ఉన్నాయి. తెలంగాణలో ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి గారు జీఎంఆర్ ప్రతినిధులు, సంస్థ గ్లోబల్ స్పోర్ట్స్ యూనిట్‌తో మంతనాలు జరిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు. ప్రస్తుత ప్రీమియర్ లీగ్ చాంపియన్స్ ఆర్సెనల్, కోవెంట్రీ మధ్య జరిగే ఈపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ముఖ్యమంత్రి ఎమిరేట్స్ స్టేడియాన్ని సందర్శించనున్నారు.

# గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారు

అమరావతి: మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆ దుర్మార్గాలను సరిదిద్దడానికే మాకు మూడేళ్ల సమయం పడుతోంది. ఇప్పుడు మేం ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచారు" అని చంద్రబాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని చెప్పి రోడ్లు కూడా వేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక రోడ్ల రూపురేఖలు మార్చాం. ప్రజలు ఈ చెత్తతో పాటు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలి. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. అప్పుడే రాజకీయ నేతలూ తప్పులు చేయరు" అని పిలుపునిచ్చారు. 'దీపం 2.0' ద్వారా నాలుగు నెలలకు ఒకసారి మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను ఆడబిడ్డల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో ఇప్పుడు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు విద్యార్థులు వస్తున్నారని, ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ప్రతి గ్రామం 'జీరో వేస్ట్' గ్రామంగా మారాలని ఆకాంక్షించారు. "రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాల ద్వారా చెత్త సేకరించి, నిత్యావసర సరుకులు అందిస్తున్నాం. 'స్వయం' పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం" అని వివరించారు. ఈ సందర్భంగా పలు హామీలు ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభిస్తున్నామన్నారు. వచ్చే నెలలోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరందిస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మిస్తామని చెప్పారు. స్థానిక యువతకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి నైపుణ్యాలు అందిస్తామన్నారు. రూ.29 కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి, మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు.

# యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

ఢిల్లీ: అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ విజయం సాధించిందని ప్రపంచం గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి అమెరికా పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు చేస్తోందని, అందుకే ప్రపంచవ్యాప్తంగా అమెరికా పట్ల ద్వేషం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ ఏడాది ఆరంభంలో అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ప్రారంభమైన ఈ సంఘర్షణ, ప్రస్తుతం ప్రతిష్ఠంభనలో కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు, అమెరికా నౌకాదళ దిగ్బంధనం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు, వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని తీవ్రతరం చేస్తూ కొత్త ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. చర్చలకు మార్గం సుగమం చేసేందుకు ఒమన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. జూన్‌లో అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందంలో ఇరాన్ లొంగిపోయినట్లు ఎలాంటి నిబంధనలు లేవని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు తలొగ్గేది లేదని, అవసరమైతే గట్టిగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దేశంలో ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో, శక్తిమంతమైన స్థితి నుంచే తాము శాంతి చర్చలకు సిద్ధమనే సంకేతాలు పంపేందుకే టెహ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

హైదరాబాద్: ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇక ఎవరిని ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి. 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం. భవనాలు అన్ని నాలాను ఆనుకునే నిర్మించారు. బిల్డర్ సాజిద్ పరారీలో ఉన్నాడు. 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లకు ఇస్తున్నాడు" అని రంగనాథ్ తెలిపారు. ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందాడు. బిల్డింగ్ యజమాని అందుబాటులోకి రాలేదు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు ఇచ్చారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. చుట్టుపక్కల ఉన్న భవనాలను కూడా పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తాం. హాస్టల్ బిల్డింగులు నిర్మించి రెంట్‌కు ఇస్తుంటాడు సాజిద్.. అతనిపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు ఉన్నాయి" అని రంగనాథ్ పేర్కొన్నారు.

# 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలను రూపొందించేందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 14 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం అమరావతి నుంచి ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలశౌరి వంటి కీలక నేతలకు చోటు కల్పించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, దేవ వరప్రసాద్, సి.హెచ్. వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, పాట్సమట్ల ధర్మరాజు సభ్యులుగా నియమితులయ్యారు. వీరితో పాటు ఎంఎస్ఎంఈ చైర్మన్ టి. శివశంకర్, చిలకం మధుసూదన్ రెడ్డి, కోటికలపూడి గోవిందరావు, సామినేని ఉదయభాను, యనమల భాస్కర్, కోరికాన రవికుమార్‌లను కమిటీలో సభ్యులుగా నియమించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాల ఖరారు వంటి కీలక బాధ్యతలను ఈ కమిటీ పర్యవేక్షించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త.. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ వచ్చేసింది!



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీకి సంబంధించిన వార్షిక జాబ్ క్యాలెండర్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు ఖాళీల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒకేసారి కాకుండా, ప్రణాళికాబద్ధంగా 4 దశల్లో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉద్యోగార్థులు సన్నద్ధమయ్యేందుకు వీలుగా నోటిఫికేషన్ల షెడ్యూల్‌ను కూడా ముందుగానే ప్రకటించింది. దీని ప్రకారం, ఉన్నత విద్యాశాఖ పరిధిలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది. మిగిలిన పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 15న 3,231 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ తర్వాత అక్టోబర్ 15న రెండు వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా మొత్తం 5,306 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఒక నోటిఫికేషన్‌లో 2,311 పోస్టులు, మరో నోటిఫికేషన్‌లో 2,995 పోస్టులు ఉంటాయి. దశలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేసి, అక్టోబర్ మధ్య నాటికి మొత్తం 10,060 పోస్టుల నియామక ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాలెండర్‌కు అనుగుణంగా అభ్యర్థులు సన్నద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## వడ్లు బుక్కిన పందికొక్కులు... పక్కదారి పట్టిన సీఎంఆర్ ధాన్యం

...జిల్లాలో 200 కోట్లకు పైగా ధాన్యం మాయం ...

నామ మాత్రపు కేసులు ...అధికారుల తీరుపై అనుమానాలు

నిర్మల్, లోకల్ గైడ్ ఆగస్టు నిర్మల్ జిల్లాలో కోట్లాది రూపాయల సీఎంఆర్ ధాన్యాన్ని పందికొక్కులు బుక్కాయి... నాలుగేళ్లుగా ధాన్యం పక్కదారి పడుతున్న నియంత్రించాల్సిన... చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామ మాత్రపు తనిఖీలు, కేసులతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి... 2022 లో మొదలైన ధాన్యం అక్రమ దందాను నేటికీ అధికారులు నియంత్రించలేకపోతున్నారు. తిరిగి మళ్లీ అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని అప్పగించడం పట్ల అధికారుల పని తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి... రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన ధాన్యం.. మిల్లులకు అప్పగించిన తర్వాత ఏం జరుగుతోంది... ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం రూపంలో రావాల్సి ఉ ండగా ఎందుకు రావడం లేదు అనే విషయాలపై అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ధాన్యం అక్రమ దందా జోరుగా సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2022--23 యాసంగి సీజన్ నుంచి ఇప్పటివరకు జిల్లాలో దాదాపు మూడు వందల కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారుల తనిఖీల్లో తేలినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, మిల్లులను సీజ్ చేసినట్లు సమాచారం. రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం, తిరిగి ప్రభుత్వానికి చెల్లించిన బియ్యం, మిల్లులో ఉండాల్సిన నిలువలు తేడా రావడంతో ఈ అక్రమ వ్యవహారం వెలుగు చూసింది. అయితే జిల్లాలో కేటాయించిన ధాన్యానికి అనుగుణంగా సీఎంఆర్ బియ్యం అందకపోవడంతో భారీగా బకాయిలు పేరుకుపోయినట్లు గత నివేదికలు కూడా వెల్లడించాయి. ఇటీవల కడెం మండలంలోని ఓ రైస్ మిల్లులో తనిఖీల సందర్భంగా 2024--25 యాసంగికి సంబంధించిన సుమారు 2,684 టన్నుల ధాన్యం లెక్క తేలలేదని నివేదించబడింది. అధికారుల పాత్రపై అనుమానాలు..?ప్రభుత్వ ధాన్యం మిల్లులకు అప్పగించిన తర్వాత దాని నిల్వలు, మిల్లింగ్ పురోగతి, సీఎంఆర్ బియ్యం తిరిగి ప్రభుత్వానికి చెల్లించడం వంటి అంశాలను సంబంధిత శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉ ంటుంది. అలాంటప్పుడు భారీగా ధాన్యం పక్కదారి పట్టేంత వరకు అధికారులు ఏం చేశారు... గడువులు ముగిసినా బియ్యం చెల్లించకుండా బకాయిలు ఉన్న మిల్లులకు తిరిగి ధాన్యం కేటాయింపులు జరుగడం... స్టాక్ తనిఖీలు క్రమం తప్పకుండా జరిగాయా లేదా అనే ప్రశ్నలుతలెత్తుతున్నాయి. ఇవి కేవలం అనుమానాలేనా లేక అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం ఉందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ...తాజాగా 50 కోట్ల మిల్లుల వ్యవహారం వెలుగులోకిధాన్యం కుంభకోణం వ్యవహారం ఓపక్క రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుండగానే తాజాగా జిల్లాలో మరో 50 కోట్ల విలువైన ధాన్యం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని సత్తనపల్లి, ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వరం రైస్ మిల్లులో ఆక్రమ దందా వ్యవహారం అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంలో యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. ఆక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే...కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్యం అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. సుమారు 30 రైస్ మిల్లుల వరకు సీఎంఆర్ ధాన్యం అక్రమంగా అమ్ముకున్నాయి. వారిపై కేసులు నమోదు చేసి మిల్లులను సీజ్ చేసి వదిలేసారు. వారి ఆస్తుల రికవరీ, ప్రభుత్వ ఆస్తులను కాజేస్తే చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలను తీసుకోకపోవడం వల్లే మిగతా వారికి అవకాశం ఇచ్చినట్లు అయిందని పలువురు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న తప్పిదాలను భూతద్దంలో చూసే ఉ న్నతాధికారులు రైస్ మిల్లర్ల వ్యవహారంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో నేటికీ అర్థం కావడం లేదు.

## రూపారెడ్డి హత్యను ఖండిస్తూ ఆమనగల్లులో ట్రస్మా భారీ నిరసన ర్యాలీ

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

బెదిరింపులు, దాడులు, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 21: నల్లగొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రూపారెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఆమనగల్లు డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆమనగల్లు డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడుగుల, వెల్దండ మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది వందల సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.ట్రస్మా ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్బిమల్ల




శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ముందుగా రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహిస్తూ రూపారెడ్డి హత్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ట్రస్మా ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. రూపారెడ్డి హత్య ఘటన విద్యారంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిలో భయాందోళనలు కలిగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి ప్రాణ, భద్రతకు ప్రభుత్వం తగిన భరోసా కల్పించాలని కోరారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు, భౌతిక దాడులు, వేధింపులు జరగకుండా ప్రత్యేకంగా జిల్లా స్థాయి పోలీస్ నోడల్ అధికారి వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొనేలా ప్రభుత్వం అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యారంగంలో పనిచేసే వారి భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని తెలిపారు.ర్యాలీ అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ట్రస్మా ప్రతినిధులు అధికారికి వినతిపత్రం అందజేశారు. రూపారెడ్డి హత్య ఘటనపై న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ట్రస్మా ప్రతినిధులు అల్లాజిగౌడ్, అవ్వారి శివలింగం, అవ్వారి నిరంజన్, గోలి శ్రీనివాసులు, కోట్ల వెంకటేష్, ఆమనగంటి సంజీవ్ కుమార్, కమటం శేఖర్, యు. శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణస్వామి, ఆంజనేయులు, జంగయ్యగౌడ్, రామస్వామిగౌడ్, తిరుమలేష్, శ్రీశైలం, రమేష్, విట్టల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ విద్యారంగం రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ట్రస్మా నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్..!!

పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్టులే..



ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరవని భారత సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీస్ లపై వేట తప్పదని హెచ్చరించిన సుప్రీం కోర్ట్..!!

## విద్యాభివృద్ధికి రాజా బహదూర్ చేసిన కృషి మరువలేనిది

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

విద్యా ప్రదాత రాజా బహదూర్ వెంకటరామి రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సమాజంలో విద్యాభివృద్ధికి, మహిళా విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ప్రజల అభ్యున్నతికి రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో విద్యా వెలుగులు నింపేందుకు, యువతకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అంజయ్య యాదవ్ తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ పీఎసీఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, రాజరామేశ్వర్ రెడ్డి, రాములు, కౌన్సిలర్లు శారద శేఖర్, వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, గోపాల్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అంతయ్య, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, భువనేశ్వర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య మే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరం.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం.

పరీక్షలు ,చికిత్సలు అందించడం పాటు ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలను కూడా అందిస్తాం.

ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చికిత్స చేయించిన వారికి అద్దాలను పంపిణీ.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నకిరేకల్ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చికిత్స చేయించుకున్న వారికి , ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.అవసరమైన వారికి కంటి పరీక్షలు, చికిత్సలు అందించడంతో పాటు ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామడ అటవీ శాఖ 'ద్వంద్వ' నీతి పేదలపై ప్రతాపం.. బడా బాబులకు దాసోహం!

ఓ బడా ..రాజకీయ నాయకుడు హస్తం ఉందా?

నిర్మల్ లోకల్ గైడ్ ఆగష్టు 22 మామడ మండలంలో అటవీ శాఖ అధికారుల పక్షపాత వైఖరి, ద్వంద్వ విధానాలు స్థానికంగా తీవ్ర ఆగ్రహజ్వాలలను రగిలిస్తున్నాయి. బతుకుచెరువు కోసం అటవీ ప్రాంతాన్ని అనుకుని ఉన్న చిన్నపాటి గుంత భూమిని సాగు చేసుకుంటూ పొట్ట పోసుకునే పేద ఆదివాసీలపై అటవీ శాఖ సిబ్బంది సింహ స్వప్నంలా విరుదుకుపడుతున్నారు. గిరిజనులు తమ పొలం సరిహద్దుల్లో ఉన్న చిన్న చెట్టును తొలగించినా లేదా కొద్దిపాటి భూమిని సరిచేసుకున్నా రాజ్యాంగేతర శక్తుల్లా ప్రవర్తిస్తూ, వారిపై తప్పుడు కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారు. అయితే, అదే సమయంలో కోట్లాది రూపాయల విలువైన రిజర్వ్ ఫారెస్ట్ భూమిని నిలువునా ఆక్రమించి, ఏకంగా రైస్ మిల్లులు, వాణిజ్య సముదాయాలు నిర్మించిన అగ్రవర్ణ బడా వ్యాపారుల పట్ల మాత్రం అధికారులు అమితమైన మమకారాన్ని ఒలకబోస్తుండడం గమనార్హం. పేద అదివాసులకు ఒక న్యాయం, ధనిక వ్యాపారులకు మరొక న్యాయమా అంటూ స్థానిక ప్రజలు, గిరిజన సంఘాల నాయకులు అధికారులను నేరుగా ప్రశ్నిస్తున్నారు.

### రూ. కోట్ల విలువైన రిజర్వ్ ఫారెస్ట్ భూమి ఆక్రమణ

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని అనుకుని, హెచ్పీ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న అత్యంత విలువైన మానుడ బీట్, కాంపార్ట్ మెంట్ నంబర్ 946 పరిధిలోని సర్వే నంబర్ 81లో దాదాపు ఎకరంన్నరకు పైగా రిజర్వ్ ఫారెస్ట్ భూమి ఆక్రమణకు గురైంది. సనా రైస్ మిల్ యజమాని ఈ అటవీ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని, చుట్టూ 53 సిమెంట్ స్తంభాలను నాటి కంచె ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, అందులో వరి ధాన్యం బస్తాలను నిల్వ చేయడానికి పక్కా భవనాలు, భారీ వే బ్రిడ్జి వంటి వాణిజ్య కట్టడాలను నిర్మించారు. సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన అధికారిక పత్రాలు ఈ అక్రమ ఆక్రమణల గుట్టును పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశాయి.

### కేసు నమోదైనా ముందుకు పదని చర్యలు

ఈ ఆక్రమణపై అటవీ శాఖ అధికారులు 2019 ఫిబ్రవరి 14న పిఓఆర్ నంబర్ 6794/272 ద్వారా తెలంగాణ ఆటవీ చట్టం 1967, ఐపీసీ సెక్షన్ 447 కింద కేసు నమోదు చేసి, నిర్మల్ ప్రధను శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేశారు. అయితే కేసు నమోదై ఏళ్లు గడుస్తున్నా ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవడంలో గానీ, అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో గానీ అధికారులు ఎలాంటి చొరవ చూపలేదు. కేవలం 2024 జులై 05, నవంబర్ 06 తేదీల్లో నామమాత్రపు షోకాజ్ నోటీసులు జారీ చేసి తన బాధ్యత తీరిపోయినట్లు ప్రవర్తిస్తున్నారు. సదరు యజమాని నోటీసులను స్వీకరించి కూడా ఎలాంటి వివరణ ఇవ్వకపోయినా అధికారులు తదుపరి కఠిన చర్యలకు ఉపక్రమించకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు మారాయనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు మామడ గ్రామ పంచాయతీ కూడా రంగంలోకి దిగి, సదరు రైస్ మిల్, వాణిజ్య సముదాయాలకు ఎలాంటి గ్రామ పంచాయతీ అనుమతులు లేవని, అవి పూర్తిగా ఆక్రమ నిర్మాణాలని నోటీసులు జారీ చేసినప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆందోళన బాటలో ఆదివాసీ సంఘాలు**

**కళ్లముందే ఎకరంన్నర అటవీ భూమిని మింగేసి వ్యాపారం చేసుకుంటుంటే మౌనం వహిస్తున్న అధికారుల వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీయాలని గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. భారీగా ముడుపులు తీసుకుని ఆక్రమాలకు, సహకరించిన అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులు. వెంటనే సంయుక్తంగా స్పందించి, రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో నిర్మించిన సనా రైస్ మిల్ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో అటవీ శాఖ పక్షపాత వైఖరికి నిరసనగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అలాగే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.**

## లోక్‌సభ పునర్విభజన నిలిపివేత

డీలిమిటేషన్కు కాంగ్రెస్ నో - 50 ఏళ్లుగా 90 కోట్లు పెరిగిన జనాభా - మరి ఎంపీ సీట్లు పెరగొద్దా?

నియోజకవర్గాల పునర్విభజన 25 ఏళ్ల స్తంభన:

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుపాతికేళ్ల పాటు పెంచవద్దని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసింది. సీట్ల పెంపు ను కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోంది?భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో లోక్సభనియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ తీవ్ర రాజకీయ వేడిని రాజేస్తోంది. దేశ జనాభా 1971లో 54 కోట్లుగా ఉన్నప్పుడు నిర్ధారించిన 543 లోక్సభస్థానాలే.. నేడు జనాభా 140 కోట్లు దాటినా కొనసాగుతుండటంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 1976లో ఎమర్జెన్సీ కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 2001 వరకు సీట్ల సంఖ్యను స్తంభింపజేయగా, తిరిగి 2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 వరకు ఫ్రీజ్ చేశారు. అయితే, ఇప్పుడు లోక్సభ సీట్ల పెంపును మరో 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని కాంగ్రెస్ ప్రతిపాదించడం వెనుక రాజకీయ శక్తుల మధ్య ఉన్న ప్రయోజనాల యుద్ధం స్పష్టమవుతోంది.జనాభా పెరుగుల తేదాల వల్ల సమస్యలుఈ సీట్ల పెంపు ప్రతిపాదనలను నిలిపివేయడం, వాయిదా వేయాలని కోరడం వెనుక ఉన్న ప్రధాన సాంకేతిక, రాజకీయ కారణం దక్షిణాది వర్సెస్ ఉత్తరాది రాష్ట్రాల మధ్య ఉన్న జనాభా నిష్పత్తి తారతమ్యం. గత నాలుగైదు దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభాను నియంత్రించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు.. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు పెంచితే పార్లమెంట్లో తీవ్రంగా నష్టపోతాయని భయపడుతున్నాయి. జనాభా విస్ఫోటనం చెందిన ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు లోక్సభ సీట్ల సంఖ్య విపరీతంగా పెరిగి, దేశ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం, ప్రాధాన్యత తగ్గిపోతుందనేది ప్రధాన ఆందోళన. కేవలం జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు పెంచితే, జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. కానీ అదే సమయంలో, 25 లక్షల మందికి ఒక ఎంపీ ఉండటం ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రానికే విరుద్ధం.**

### రిజర్వేషన్లు ఆ స్థాయిలో పెరగవా?

**మరో కోణంలో చూస్తే, నియోజకవర్గాల సంఖ్య పెరగకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు వర్గాలతో పాటు బీసీ, మహిళా ప్రాతినిధ్యం కూడా పరిమితమైపోతోందనే వాదన బలంగా ఉంది. కొత్తగా అమలులోకి రానున్న మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం పార్లమెంట్లో 33 శాతం స్థానాలు మహిళలకు కేటాయించాల్సి ఉంది. మొత్తం సీట్లు పెరగకుండా ఈ రిజర్వేషన్లు వర్తింపజేస్తే, ప్రస్తుతం ఉన్న జనరల్ స్థానాల్లో సగానికి పైగా కోత పడి తీవ్ర రాజకీయ అసంతృప్తికి దారితీస్తుంది. అందుకే నూతన పార్లమెంట్ భవనాన్ని కూడా భవిష్యత్తులో 888 మంది లోక్సభ సభ్యులు కూర్చునేలా కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. కాంగ్రెస్ వంటి విపక్షాలు ఈ పెంపును మరో 25 ఏళ్లు ఫ్రీజ్ చేయాలని కోరడం వెనుక ప్రత్యక్షంగా దక్షిణాది రాష్ట్రాల ఆకాంక్షలను కాపాడటం ఒకటైతే, పరోక్షంగా ఉత్తరాదిలో బలంగా ఉన్న బీజేపీ రాజకీయ ఆధిపత్యాన్ని అడ్డుకోవడమేననే విశ్లేషణలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన స్థానాలు పెరిగితే హిందీ రాష్ట్రాల్లోనే లోనే మెజారిటీ మార్కు సులువుగా లభించే అవకాశం అధికార పార్టీకిదక్కుతుందనే భయం విపక్షాల్లో ఉంది. అందువల్లనే, సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినకుండా ఉండే వరకు ఈ నిర్ణయాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు.**

### సమాన నిష్పత్తిలో పెంచుతామంటున్న కేంద్రం

**అయితే, ప్రస్తుతం ఉన్న నిష్పత్తిలోనే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెంచితే సమస్య ఏముంది అనే ప్రశ్నకు రాజ్యాంగ నిపుణులు ఒక పరిష్కారం చూపుతున్నారు. జనాభాతో పాటు రాష్ట్రాల జిడిపి భాగస్వామ్యం, సామాజిక పురోగతి, ప్రస్తుత సీట్ల నిష్పత్తిని ప్రామాణికంగా తీసుకుని పునర్విభజన చేపడితే ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని విశ్లేషిస్తున్నారు. జనాభా పెరిగిన కొద్దీ ప్రజాప్రతినిధికి-ప్రజలకు మధ్య దూరం పెరుగుతోందని, ఒక ఎంపీ ఇరవై ఐదు లక్షల మందికి ప్రాతినిధ్యం వహించడం వల్ల క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కష్టమవుతోందని పేర్కొంటున్నారు. 1971 నాటి పాత లెక్కలతోనే ఇంకా కాలం వెళ్లదీయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సీట్ల పెంపును మ పాతికేళ్లు వాయిదా వేయడం కంటే, దక్షిణాది రాష్ట్రాల సీట్ల శాతాన్ని కాపాడుతూనే, పెరిగిన జనాభాకు తగినటుగాఎంపీ స్థానాలను పెంచే సమగ్ర విధానాన్ని రూపొందించడమే కేంద్ర ప్రభుత్వంతో పాటు అన్ని రాజకీయ పార్టీలు చేయాల్సిన అసలైన పని.**

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## బాలల రక్షణ అధికారులు, విద్యా శాఖ టీచర్స్ లకు ఒకరోజు శిక్షణ.డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి కె.మురళీమోహన్,




లోకల్ గైడ్ ఆగస్టు 22 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్) ఆధ్వర్యంలో బాలల రక్షణ అధికారులు, విద్యా శాఖ టీచర్స్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి కె.మురళీమోహన్, ఎస్పీ డాక్టర్ శబరిష్, లతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఉదయం నుండి ప్రారంభమైన ఈ సమావేశం సాయంత్రం ఐదు వరకు కొనసాగనుంది, బాలల రక్షణ వివిధ అంశాలపై జిల్లాలోని ( 122 ) ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీచర్స్, క్లుప్తంగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి,ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ జడ్జ్ శ్రీమతి శాలిని షాకేలి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ్, డిస్టిక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ బండారి మల్లయ్య తిరుమల శ్రీవారి ప్రత్యేక “పట్టువస్త్రం” తో ఘన సన్మానం.



లోకల్ గైడ్ ఆగస్టు 22 మహబూబాబాద్ బయ్యారం మండలంలో శ్రీవారి ఆశీస్సులతో లడ్డు ప్రసాదం అందించిన మాజీ ఎంపీటీసీ సనప సోమేష్ బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) చైర్మన్ బండారి మల్లయ్య తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆశీర్వాదంగా తీసుకొచ్చిన శ్రీవారి పట్టు “పట్టు వస్త్రం” తో మాజీ ఎంపీటీసీ సనప సోమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆశీస్సులు సింగల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య ఎల్లప్పుడూ ఉండాలని, శ్రీవారి ఆశీర్వాదంతో రైతుల సంక్షేమం కోసం ప్యాక్స్ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని చైర్మన్ బండారి మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నుద్దునూరు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనగిరి దేవేందర్ జన్మదిన వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నల్గొండలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోనగిరి దేవేందర్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మారగోని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి,దేప వెంకట్ రెడ్డి, తుమ్మల లింగస్వామి,దొడ్డి రమేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, గుండెబోయిన జంగయ్య, అల్లి శివశంకర్, కునుకుంట్ల రాజు గంజి రాజేందర్, కోట్ల జయపాల్ రెడ్డి వజ్జ శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం




మధిర,ఆగస్టు22: లోకల్ గైడ్:డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఖమ్మం ఆదేశాల మేరకు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ శంకర్ , తౌరియాలి ఆధ్వర్యంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ లీగల్ అవేర్నెస్ మెంబర్ సునీత, సుజాత గార్లు ఈ ప్రోగ్రాం లో ముఖ్య అతిథులుగా పాల్గొని ఉన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రూపా రెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో బాధ్యతతో పనిచేసిన విద్యావేత్త. ఒక ప్రిన్సిపాల్ గా విద్యార్థులకు క్రమశిక్షణ, మంచి నడవడి, బాధ్యత వంటి విలువలను నేర్పడం ఆమె బాధ్యతగా భావించారు.విద్యార్థులారా, ఈ ఘటన మనందరికీ ఒక గుణపాఠం. కోపం, చెడు అలవాట్లు, డబ్బుపై అత్యాశ, తప్పు స్నేహాలు మనిషి జీవితాన్ని ఎంతటి విషాదానికి దారితీస్తాయో మనం ఆలోచించాలి. ఏ సమస్య వచ్చినా హింసకు పాల్పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహాయం తీసుకోవాలి. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి, (మైనర్లు) స్టూడెంట్స్ బైక్ డ్రైవింగ్ మరియు అతివేగం తో డ్రైవింగ్ చేయరాదు. ఫోక్స్ యాక్ట్ పై అవగాహన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో .కృష్ణ, సాంబయ్య, కృష్ణ, ఉపేందర్, నాగరాజు,లాలయ్య, కొండలరావు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని ఉన్నారు.

## మంత్రి కార్యక్రమం ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో మిస్ అలిగిన కాంగ్రెస్ నాయకులు.. హడావుడిగా మరో ఫ్లెక్సీ ఏర్పాటు




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు ఉట్నూర్, : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణ కేంద్రంలో శనివారం గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పర్యటించారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఫొటో లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంపై కొందరు కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడినట్లు సమాచారం. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. మంత్రి, ఎమ్మెల్యే వేదికపై కూర్చున్న సమయంలోనే హడావుడిగా మరో నూతన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఫొటోను చేర్చారు.తొలుత ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫొటో లేకపోవడం ఎంతవరకు సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించినట్లు తెలిసింది. విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన అనంతరం మొదట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించి, ఎమ్మెల్యే ఫొటోతో నూతన ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్లు సమాచారం.

# పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పిస్తాం:

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు ఉట్నూరుపేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,




మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.శనివారం మంత్రి ఉట్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు అందించి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్ ప్యానెల్‌ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్యానెల్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద, గిరిజన విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, షూస్, పుస్తకాలు, ఇతర అవసరమైన సౌకర్యాలు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని




చెప్పారు.ఆశ్రమ, గురుకుల పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలను మరింత బలోపేతం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, శారీరక దారుఢ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, జుంబా, ఏరోబిక్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉన్నత స్థానాలకు ఎదగాలి: ఎమ్మెల్సీ దండే విఠల్ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ, పేద, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఇంజనీర్లు, వైద్యులు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్, గిరిజన స్టడీ సర్కిల్ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ అందిస్తూ అనేక మంది ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఉన్నత చదువులు, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్ సదుపాయాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న డిజిటల్ బోర్డులు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర ఆధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షాజిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఫ్లీచీ) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా శిక్షణ, నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.విద్యార్థుల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఉమ్మడి జిల్లా ఐటీడీఏ పరిధిలోని 400కు పైగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రూ.20 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ సిబ్బంది కొరత, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉట్నూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ‘వికాసం స్కూల్’ ను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఆరోగ్యం, పోషకాహారం అందించి వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, కిట్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ సంతోష్, ఎస్ఈటిడబ్ల్యూ ఫణికుమారి, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ రుత్విక్ సాయి కోటే, ఆర్డీఓ మోహన్ సింగల్, డి. ప్రేమకళ, డీటీడీఓలు అంబాజీ, నిహారిక, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ అనిత జాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యటించిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు




ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్,(లోకల్ గైడ్): ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని నేరడిగొండ, చిన్నగోధుమల్లె పెద్ద గోధుమల్లె, నారాయణ పూర్ గ్రామాల్లో మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పర్యటించారు. గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముందుగా సిరిచేల్మా గ్రామంలో కొలువై ఉన్న పురాతన శివాలయాన్ని దర్శించుకొని అక్కడి నుంచి పర్యటనను ప్రారంభించారు. మొదటగా నేరడిగొండ జి, గ్రామ పంచాయితీలో సమావేశం నిర్వహించారు.అనంతరం నారాయణ్ పూర్ గ్రామంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి రావడానికి రోడ్డు సౌకర్యం సరిగా లేదని దానిని మంజూరు చేసి పూర్తి చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి తీసుకురాగా పరిస్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. గత పాలకులు గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని, కానీ ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని ఆదివాసులకు 100% ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. గ్రామానికి ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని ఇంకా తనవంతు కృషిగా గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేపిస్తానన్నారు.వచ్చే జనవరి మాసం వరకు మరో 20 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే భాధ్యత తీసుకుంటానన్నారు. గత ప్రభుత్వం పది ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలకు తిప్పలు పెట్టిందని కానీ సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసి సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఫ్రీ కరెంటు, రెండు లక్షల రుణ మాఫీ, ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పెదాలను ఆదుకుంటుందన్నారు. గ్రామ కమిటీ హల్ కు పూర్తి చేస్తామని, అలాగే నీటి సమస్య తీర్చేందుకు రెండు బోర్లు కొట్టించే భాధ్యత తనదేనాన్నారు.గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య,ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్, కళ్లెం నారాయణరెడ్డి, ఇచ్చోడ మండల అధ్యక్షులు, సిరికొండ మండల అధ్యక్షులు కంచ లక్ష్మణ్, ఇచ్చోడ సర్పంచ్ జులై జాకు, సిరికొండ సర్పంచ్ దత్తాత్రేయ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ డిపార్ట్మెంట్ జైపాల్, కొత్తూరు లక్ష్మణ్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్, జనరల్ సెక్రెటరీ, బోత్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోట్ బ్లాక్ ప్రెసిడెంట్ ప్రపోల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ శేషారావు, మేడిగూడ సర్పంచ్, మడవి భీమ్ రావు, మల్యాల సర్పంచ్ మేస్రం దేవరావ్, బజారత్నూర్ మండల అధ్యక్షుడు, జంటి, కళ్లెం విట్టల్, నేరడిగొండ జి సర్పంచ్ పెందూర్ గుణవంత్, మునేశ్వర్ కోటేష్, చిక్రం నాగరావ్ మాజీ సర్పంచ్, ధరంపురి సర్పంచ్ సోయం విశ్వనాథ్,దుబాయ్ పెట్ సర్పంచ్ విట్టల్ ఇచ్చోడ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, ఏఎంసీ డైరెక్టర్ బైరి లచ్చన్న, ఆత్మ డైరెక్టర్ షేక్ గౌస్, ఎక్స్ ఎంపిటిసి ప్రవీణ్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు క్రాంతికుమార్,వఇ ఎంపిటిసి భీమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, సల్యాదా సర్పంచ్, తుడసం లక్ష్మణ్, అడిగాం సర్పంచ్ రేస్ పోతారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్,చోలే ప్రభాకర్ జనరల్ భజరత్నూర్ మాజీ మండల్ ప్రెసిడెంట్, జెల్ కే పాండురంగ, మాజీ జెడ్పిటిసి రఘురాం సెక్రెటరీ మధుకర్, భూతి లక్ష్మణ్, చంద్రశేఖర్, జగదీశ్వర్, ఇక్బాల్, జహీర్, అబ్దుల్ కరీం, ఆత్రంగంగారాం, పటేల్, మహాజన్, దేవరీ, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కాలంలో తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి విచ్చేసిన మహనీయులు రాజా బహదూర్ రామ్ రెడ్డి.

### తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. రాజా బహదూర్ రామిరెడ్డి 157 వ జయంతి సందర్భంగా నారాయణ గూడ లోని రెడ్డి ఉమెన్స్ కళాశాలలో జరిగిన జయంతి వేడుకలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని రాజబహదూర్ రామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం విద్యార్థినీల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ “ నిజాం పరిపాలన కాలంలో తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయులు రాజబహదూర్ రామిరెడ్డి ని ఆయన కొనియాడారు .ఆనాడు ఆయన దూరదృష్టితో హాస్టల్స్ , విద్య సంస్థలు స్థాపించారని , ఆ సంస్థలు నేటి యువతరానికి నాణ్యమైన విద్యను అందిస్తూ , మంచి పౌరులుగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. నేటి యువత చేదు వ్యసనాలకు ఆసక్తి చూపుతుందని , అలాంటి అలవాట్ల వల్ల భవిష్యత్ ను నాశనం చేసుకొంటున్నారని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులను కేటాయిస్తూ , విద్యాభివృద్ధికి కృషి చేస్తోంది. విద్యార్థులు బాగుపడలి అంటే తల్లిదండ్రులు ఆలోచన విధానం మారాలి ,విద్యార్థులకు ఏ రంగంపైన ఆసక్తి ఉంటే అటు వైపు వాళ్ళని వెళ్ళనివ్వాలి.విద్యార్థులకు ఫిజికల్ ఆక్టివిటీ చేయించాలి , కానీ నేడు ఆ పరిస్థితి స్కూళ్లలో కనిపించడం లేదు. పిల్లలు నేరపురిత అలవాట్లకు బానిసలు అవుతున్నారు. మంచి మాట చెబితే మొన్న కొండ మల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూపరెడ్డిని,ఆ పాఠశాల విద్యార్థులు కిరతకంగా మర్డర్ చేసారు. చాలా బాధాకరమైన సంఘటన అన్నారు. జల్సాలకు , విలాసాలకు , మత్తు పదార్థాలు విద్యార్థులు దూరంగా ఉండాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి సెక్రెటరీ , హైదరాబాద్ మహిళ విద్యాసంఘం. సుదర్శన్ రెడ్డి సెక్రెటరీ రెడ్డి ఉమెన్స్ కళాశాల , అచ్యుత దేవి , ప్రిన్సిపాల్ , రెడ్డి ఉమెన్స్ కాలేజ్. విద్యార్థినిలు , తదితరులు పాల్గొన్నారు.

## 24 నుండి ఆటో ల నిరవధిక సమ్మె కు సీపీఎం మద్దతు




లోకల్ గైడ్ తెలంగాణ. ఆగస్టు 22 . మునుగోడు .తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆటో ఉ యాప్ ఆధారిత సంఘాల జె.ఎ.సి ఆధ్వర్యంలో ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేవరకు ఆగస్టు 24 నుండి జరుగుతున్న నిరవదిక సమ్మె కు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆపార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు.శనివారం ఆటో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సుందరయ్య భవన్లో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యకు సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి ఇ.వి. ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని, ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్లకు బదులుగా ప్రభుత్వమే ఒక కొత్త యాప్ను తెచ్చి ఉపాధి కాపాడాలని కోరారు.ఓలా, ఊబర్, ర్యాపిడో ద్వారా నడుస్తున్న టూవీల్లర్లను నిషేధించాలని, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇవ్వాలని,ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లెసెన్స్ పాత పద్దతిలోనే ఇస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సారథి పరివాన్ యాప్లో లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, బి ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కలగొని యాదయ్య గౌడ్, ఐఎన్టియుసి ఆటో యూనియన్ నాయకులు తాడేపల్లి దశరథ భాషాపాక యాదయ్య చాగంటి రాములు, గుంటూరు సైదులు హనుమంతు నాయక్ రావుల వీరేశం దాసరి నర్సింగ్ యాదవ్ పాష తదితరులు పాల్గొన్నారు

## వంగూరి వాచకం- నవరత్నాలు



1. ప్రత్యర్థి బలహీనతలు అభ్యర్థికి కలిసొచ్చే బ్రహ్మాస్త్రాలు
అసంఖ్యాక కర్ణుడి శాపాలు
విజయుడికి కాలేదా విజయ సూత్రాలు.

2.మానవ జీవితం
క్షణభంగురం
అనుమానమా అయితే
ప్రయాణంలో ప్రమాదాలు చూడుమా.

3.స్వాతంత్ర్య పోరాటం
రగిలించిన మంత్రం
వందేమాతరం
అందామందరం.

4.సాగరం చేరాలంటే
నదికేమో ఆరాటం
సాహసం చేయాలంటే
మనకేలా ఆయాసం

5.ప్రజల చేతిలో ఎన్నికల
పరమపద సోపానం ఆట
నచ్చితే ఎక్కిస్తారు నిచ్చెన
లేదంటే తోస్తారు పాము నోట.

6.కుళ్ళు బుద్ధి
వదిలించుకో
ఒళ్ళు శుద్ధి
తప్పించుకో

7.సంబంధాలు చూపాలంటే
మ్యారేజి బ్యూరోలు
సంబంధాలు కుదురాలంటే
ప్యాకేజీ బేరాలు.

8.బాధ్యతలు
భుజాలపై మోస్తారు
ప్రేమలు
మనసులో దాస్తారు

9.తగువుతో
కోర్టుకు
తెగువతో
మార్పుకు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అవార్డును స్వీకరించారు.

## కోటకొండలో రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ అడ్డుకున్న బీజేపీ నాయకులు

ప్రధాని ఫోటో పెట్టాలని డిమాండ్



నారాయణపేట ఆగస్టు 22: స్మార్ట్ రేషన్ కార్డుపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో పెట్టకపోవడాన్ని నిరసిస్తూ వెంటనే ప్రధాని ఫోటో పెట్టి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నారాయణపేట జిల్లా ,మండలంలోని కోట కొండ గ్రామంలో బిజెపి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నీ అడ్డుకు న్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీలో ఒక్కొ క్కరికి ఐదు కిలోల చొప్పున కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఇలా ఉచితంగా పంపిణీ చేస్తున్న మన ప్రధా ని నరేంద్ర మోడీ ఫోటోను స్మార్ట్ కార్డులపై ఉంచక పోవడంతో కేవలం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఫోటో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటో లు మాత్రమే పెట్టి పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిం చారు. కార్డులపై నరేంద్ర మోడీ ఫోటోను కూడా పెట్టీ స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీని చేయాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు,జిల్లా నాయ కులు చెన్నప్పయాదవ్ , నాయకులు భగవాన్ శంక ర్ ,చర్లపల్లి ఆంజనేయు లు,వేపుర్ రవికుమార్, ఈగలి వెంకటేష్, సూర్తి సాయికిరణ్ ,నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు రాజా బహుదూర్ వెంకట్రామరెడ్డి



నారాయణపేట ఆగస్టు 22:నిజాం పరిపాలనలొ రాజా బహుదూర్ వెంకట్రామారెడ్డి కొత్వాల్ గా పనిచేసి ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ లొ గల పేద రెడ్డి విద్యార్థులకు విద్యతో పాటు వారు ఉండి ఉన్నత చదువులు చదువు కునేం దుకు నిజాం నవాబును ఒప్పించి హైదరాబాద్ లొ రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి ఆదర్శ నియుడని రెడ్డి సంక్షేమ సంఘం నాయ కులుపేర్కొన్నారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ఆయన జయం తిని ఘనంగా నిర్వహించి నివాళిఅర్పించారు. రెడ్డి మహిళల కొరకు వసతి గృహలను ఏర్పాటు చేసి నిస్వార్ధ సేవలను అందిం చిన మహా నీయుడని జిల్లా రెడ్డి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కే సుదర్శన్ రెడ్డి అధ్యక్షులు వెంకట్రామ రెడ్డి ప్రధాన కార్యదర్శి గవినోళ్ల వెంకట్ రెడ్డి అన్నారు. రాజా బహుదూర్ వెంకట్రామా రెడ్డి వనపర్తి జిల్లా రాయం పేట గ్రామంలొ జన్మించి నిజాం పరిపాలనలొ కొత్వా ల్ గా అంకితభావంతో పనిచేసి పేద రెడ్డి మహిళల చదువుకు ప్రాముఖ్యత నందించిన ఆదర్శనీయు డని అన్నారు ఈకార్యక్ర మంలో నియోజకవర్గ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు జి ఆర్ రెడ్డి ,మండల అధ్యక్షులు బాస్కర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మధుసుధన్ రెడ్డి, పెద్ద రాంరెడ్డి ,చిన్న రాంరెడ్డి, అనంత్ రెడ్డి,రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7 సన్నరకం వరి ఉత్పత్తికి ప్రభుత్వం ఆదేశాలు

జిల్లా వ్యవసాయ అధికారి సక్య నాయక్

నారాయణపేట ఆగస్టు 22:వానాకాలం 2026 పంట కాలంలో ఏడు సన్న రకాల వరి విత్తనాలను తెలంగాణ ప్రభుత్వము సాగు చేయాల ని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా వ్యవసాయ అధికారి సక్య నాయక్ తెలిపారు.ఈ సన్న రకాలు వరి వొడ్లను ప్రభు త్వము కొనుగోలు కేంద్రల ద్వారా మద్దతు ధరకు కొను గోలు చేసి ఒక క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. అందువలన రైతు లు సాగు చేసుకున్న ఏడు రకాలు బిపిటి 52 04, ఆర్ ఎన్ఆర్ 15 0 48, కేఎన్ ఎమ్ 16 38, కేఎన్ఎం 7715, జైశ్రీరామ్, హెచ్ఎం టి సోనా మరియు డబ్ల్యూ జి ఎల్ 44 మొదలగు రకా లను సాగు చేసిన రైతులు ఏ దుకాణంలో విత్తనాలు కొన్నారో ఆ దుకాణం దగ్గరి కి వెళ్లి తమ పేర్లను నమో దు చేయించుకోవాలనీలేదా రైతులు తమ సొంత వరి విత్తనాలను విత్తుకున్న ట్లయితే వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి ధ్రువీకరణ పత్ర ము అందజేయాలనీ తెలిపారు. లేనియెడల ఆన్లైన్లో పేర్లను నమోదు చేయని రైతుల వడ్లను ప్రభుత్వం కొనడానికి వీలు లేదనీ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆన్లైన్లో తమ పేర్ల ను నమోదు చేసుకోవాలని సూచించారు.

## దామరిగిద్ద మండల సర్పం చులు సంఘం అధ్యక్షుడు గా శరణ్యనాయక్



నారాయణపేట ఆగస్టు 22:దామర్ గిద్ద మండలం సర్పంచ్ ల సంఘము అధ్యక్షులుగా దామర్ గిద్ద తండా సర్పంచ్ శరణ్య నాయక్ ను మండల గౌరవ అధ్యక్షులుగా దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డినీ ప్రధాన కార్యదర్శిగా లాలప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ లు మిగతా కార్య వర్గం సభ్యులందరికీబాపన్ పల్లి సర్పంచ్, ఉమ్మడి పాలమూరు జిల్లా సర్పంచ్ ల సంగం మాజి ప్రధాన కార్యదర్శి గవినోళ్ల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలి.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్.



శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ బి. చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి శక్తి ( కార్మిక శాఖ) విభాగంలోకి తీసుకు రావడంతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని , ఆగష్టు 23 2026 నాడు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభలో దళిత , గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష ల రూపాయలు తక్షణమే అమలు చేయాలి , రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లక్షలాది నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని , కాంట్రాక్టుల్లో ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్ల యాదయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , బిసి , ఎస్సీ , ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ , మునుగోడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి పూదరి సైదులు , సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ , చనగళ్ళ కోటేష్ , యడవెళి శ్రీనువాస్ , రేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలి.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు.శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ బి. చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి శక్తి ( కార్మిక శాఖ) విభాగంలోకి తీసుకు రావడంతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని , ఆగష్టు 23 2026 నాడు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభలో దళిత , గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష ల రూపాయలు తక్షణమే అమలు చేయాలి , రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లక్షలాది నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని , కాంట్రాక్టుల్లో ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్ల యాదయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , బిసి , ఎస్సీ , ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ , మునుగోడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి పూదరి సైదులు , సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ , చనగళ్ళ కోటేష్ , యడవెళి శ్రీనువాస్ , రేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు...

పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహా యోధుడు..

తన పార్థివ దేహాన్ని గాంధీ ఆసుపత్రికి మెడికల్ విద్యార్థుల చదువుల కోసం దానం చేసిన మహానేత..

సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దులు జంగయ్య..



లోకల్ గైడ్ న్యూస్ 22 కొందుర్గ్..సిపిఐ జాతీయా మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డిజీవితం నేటి కమ్యూనిస్టు నాయకులకు ఆదర్శప్రాయమని అన్నారు కార్యకర్తల పట్ల కమ్యూనిస్టు నాయకుల పట్ల ఆయన ఎంతో ప్రేమ అభిమానాలతో ఉండేవారని ప్రజా సమస్యలపై పార్లమెంటు లోపల బయట ఎన్నో పోరాటాలు చేసిన మహాయోధులు అని ఆయన అన్నారు ఆయన జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా పోరాటాలకి అంకితం చేశారని తను మరణించి కూడా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో తన పార్థక దేహాన్ని గాంధీ ఆసుపత్రికి మెడికల్ విద్యార్థుల చదువుల కోసం దానం చేశారూ ..నేను చనిపోవచ్చు కానీ నా శరీరం మెడికల్ విద్యార్థుల చదువుల కోసం ఉపయోగపడాలని ఉద్దేశంతో నా శరీరంపై మెడికల్ విద్యార్థులు పరిశోధించి నేర్చుకొని భవిష్యత్తులో ఈ దేశానికి ఓ గొప్ప డాక్టర్లుగా తయారయ్యి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తన దేహాన్ని గాంధీ మెడికల్ ఆసుపత్రికి ఇవ్వటం అనేది ఓ గొప్ప సంకల్పమని అలాంటి సంకల్పాన్ని తన జీవితంలో నెరవేర్చుకున్న మహానీయుడు అతని ఆశయాలను భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు జిల్లెల్ల వెంకటేష్ నాయకులు పిజంగయ్య సి జంగయ్య బి యాదయ్య ఎండి రఫీ రాములు యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ రాజ్యాధికాం పార్టీలో చేరిన దర్గా వెంకటయ్య , రాధా కృష్ణ.

సామాజిక రాజ్యాధికారమే మా లక్ష్యం.

బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజకీయ సామాజిక రాజ్యమే మా లక్ష్యం.

సామాజిక రాజకీయ చైతన్యం వైపు యువత అడుగులు.



లోకల్ గైడ్ న్యూస్ 22 కొందుర్గ్ :సామాజిక, రాజకీయ చైతన్యం వైపు నేటి యువత అడుగులు వేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సూచించారని ఆ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి మాజీ సర్పంచ్ భర్త దర్గా వెంకటయ్య శనివారం తన అనుచరులతో కలిసి ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత, ప్రస్తుత శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారన్నారు. పార్టీ ఎజెండా, లక్ష్యలను అనుసరి...

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకోవడం ప్రతి ప్రక్షాల పార్టీలే

## వాసిరెడ్డి నరేష్ రాష్ట్ర కోఆర్డినేటర్ మీడియా,కమ్యూనికేషన్స్



గండిపేట, ఆగస్టు 22 (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను, రాష్ట్ర అభివృద్ధి అడ్డుకోవడం బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలేని రాష్ట్ర కోఆర్డినేటర్ మీడియా,కమ్యూనిషన్స్ ఇంచార్జ్ వాసిరెడ్డి నరేష్ తీవ్రంగా ఖండించారు. స్వార్థ రాజకీయ కారణాలతో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.... సీఎం అమెరికా పర్యటన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, తెలంగాణ అభివృద్ధికి పెట్టుబడులను తీసుకురావడం, కొత్త కొత్త పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవడం, రాష్ట్ర విద్య రంగాన్ని ఆధునికరించడం కోసం చేపట్టిన పర్యటన అని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల పిల్లలు విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను చదువుకోవచ్చు, ప్రపంచ స్థాయి యూనివర్సిటీలో విద్యను అభ్యసించవచ్చు కానీ అదే స్థాయి ముఖ్య అవకాశాలను తెలంగాణలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తే ఎందుకు అడ్డుకుంటున్నా రని ఆయన ప్రశ్నించారు. ఉన్నత విద్య నీ పిల్లలకైనా? పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందకూడదా? అని వాసిరెడ్డి నరేష్ నిలదీశారు. ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లి ఇతర దేశాల నాయకులను కలవచ్చు పెట్టుబడుల కోసం పర్యటించవచ్చు అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లకూడదా అని ప్రశ్నించారు. భారతదేశానికి అమెరికాతో ఉన్న సంబంధాలు పర్యటన ఉద్దేశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడం దురదృష్టకరమన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తే ఉద్యోగ అవకాశాలు పెరిగితే బిజెపి టిఆర్ఎస్ నాయకులకు ఎందుకు భయమని వాసిరెడ్డి నరేష్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవడం ద్వారా తెలంగాణ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని కుట్ర జరుగుతోందనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ప్రతిపక్ష పార్టీల నాయకులను వాసిరెడ్డి నరేష్ కోరారు. తెలంగాణలోని ప్రతి విద్యార్థి అంశంపై బీజేపీని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అమెరికాకు వెళితే అది వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు తెలంగాణకు పెట్టుబడులు ఉద్యోగాలు ఆధునిక విద్య ప్రపంచ స్థాయి అవకాశాలు తీసుకురావడం కోసమేనని అన్నారు. ఆ పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే అని వాసిరెడ్డి నరేష్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడులు విద్యా అవకాశాలు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి,తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు వంగాల అనిల్ రెడ్డి పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ సమాజంలో విద్యాభివృద్ధికి, మహిళా విద్యకు, సామాజిక సేవకు విశేషంగా కృషి చేసిన మహనీయులని అన్నారు. పోలీసు శాఖలో ఉన్నత పదవిలో పనిచేస్తూనే ప్రజా సేవకు అంకితమై, విద్యా సంస్థల అభివృద్ధికి, పేద విద్యార్థుల ప్రోత్సాహానికి తన వంతు కృషి చేశారని తెలిపారు.ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి అనేక సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన గొప్ప దాతగా, విద్యాభిమానిగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిరస్మరణీయులని కొనియాడారు.ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక సేవ, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా నాయకులు, కోమటిరెడ్డి అరుణ,బుచ్చిరెడ్డి,గాదె సైదిరెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, దొనాలా నాగార్జున రెడ్డి, గుండ్రెడ్డి వెంకట్రెడ్డి, ఏంరెడ్డి సతీష్ రెడ్డి, అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు విస్తరణకు - వాక్ థాన్ ర్యాలీ

ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ




గండిపేట, ఆగస్టు 22 (లోకల్ గైడ్) మణికొండ ఓయూ కాలనీ రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి మణికొండ ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ అన్నారు. శనివారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు ప్రధాన కూడలి వద్ద రోడ్డు విస్తరణకు ఏర్పాటు చేయాలని నిరసన వాక్‌థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మణికొండ నుండి ఓయూ కాలనీ వరకు ప్రతిరోజు నిత్యం వాహనాల రాకపోకలతో పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మర్రిచెట్టు ఓయూ కాలనీ రోడ్డు సాధారణ సమయం సమయంలో అని ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండగా వాహనాలు, పాదాచారులు వృద్ధులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డుపై పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారి సామర్థ్యాన్ని పెంచాలని, ప్రత్యామ్నాయ మార్గాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని అన్యథా ప్రజల భద్రతకు తీవ్ర ముప్పుగా రహదారి మారిందని ప్రజా ఉద్యమంగా ఓ.యూ కాలనీ వరకు వాక్‌థాన్ నిర్వహించారు.అందులో భాగంగా రహదారి మార్గాలకు అడ్డుగా ఉన్న అన్ని విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించి పాదచారులు సురక్షితంగా, నిర్బంధం లేకుండా నడిచే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రజా రహదారులు, ప్రజల డబ్బుతో నిర్మించిన ఆస్తులు నిరుపయోగంగా ఉండటం ఆమోదయోగ్యం కాదు. ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించకపోతే, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అవసరమైతే రాస్తా రోకో కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వెనుకాడబోమని తెలిపారు .త్వరలో ఈ సమస్యను ముందుకు తీసుకెళ్లేందుకు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసేందుకు డిమాండ్ల అమలు కోసం నిరంతరం పోరాడేందుకు ఒక ప్రత్యేక యాక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## శెట్టిపల్లి లో పులి సంచారం అంటూ ప్రచారం.. అంతలోనే ట్విస్ట్

హైనా సంచరిస్తున్నట్లు గుర్తించిన అటవీ అధికారులు..
భయాందోళన చెందొద్దని గ్రామస్తులకు సూచన



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 22: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో పులి సంచరిస్తోందంటూ ప్రచారం జరగడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గురుప్రసాద్ వెంటనే స్పందించి అటవీ సిబ్బందితో కలిసి శెట్టి పల్లి గ్రామానికి చేరుకున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పరిశీలన చేపట్టిన అధికారులు, స్థానికులు తెలిపిన వివరాలను సేకరించారు. అక్కడ కనిపించిన జంతువును పరిశీలించిన అనంతరం అది పులి కాదని, హైనా (దుమ్మపిల్లి) సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో పులి సంచారం అంటూ వ్యాపించిన ప్రచారంతో ఆందోళనకు గురైన గ్రామస్తులకు కొంత ఊరట లభించింది.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గురుప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామస్తులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్ద ని సూచించారు. రాత్రి వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ శివారు ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వన్యప్రాణుల సంచారం కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## రైలు కోసం ఇల్లందు గళం
## కంచర్ల శ్రీనివాసరావు రిలే నిరాహార దీక్షకు
## సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సంపూర్ణ మద్దతు

ఇల్లందుకు డోర్నకల్ నుంచి మూడు పూటలా ప్యాసింజర్ రైలు నడపాలని డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగష్టు 22 ( లోకల్ గైడ్ ) : 130 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లందు బొగ్గు గనులకు పురిటిగడ్డగా ఉన్నప్పటికీ, నేటికీ కనీస రవాణా సౌకర్యాలకు నోచుకోకపోవడం బాధాకరమని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అశోక్ అన్న వర్గం జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ అన్నారు. ఇల్లందు నుంచి ఖమ్మం, కారేపల్లి, కొత్తగూడెం, మహబూబాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇల్లందు ప్రాంతం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సింగరేణి సంస్థకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ప్రజలకు అవసరమైన కనీస రవాణా సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. రైల్వే అధికారులు, కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి డోర్నకల్--ఇల్లందు మధ్య మూడు పూటలా ప్యాసింజర్ రైలు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ నుంచి ఇల్లందుకు ప్యాసింజర్ రైలు నడిపితే వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తే ఇల్లందు ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఇల్లందు ప్రజల న్యాయమైన రైలు డిమాండ్ సాధన కోసం కంచర్ల శ్రీనివాసరావు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అశోక్ అన్న వర్గం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని భూక్య శివ నాయక్ తెలిపారు. ప్రజా సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే అధికారులు, సింగరేణి సంస్థ వెంటనే స్పందించి రైలు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పెన్షన్ దరఖాస్తులను వెంటనే అప్ లోడ్ చేయాలి
## మున్సిపల్ చైర్‌పర్సన్ స్వేత సత్య యాదవ్




నారాయణపేట ఆగస్టు 22:కొత్త పింఛన్ దరఖాస్తులను వెంటనే అప్ లోడ్ చేయాలని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అధికారుల ను ఆదేశించారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె పెన్షన్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 588 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు, మరో 126 దరఖాస్తులను అప్ లోడ్ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖా స్తులను త్వరితగతిన అప్ లోడ్ చేయాలని అధికారు లను ఆదేశించారు. దరఖా స్తులను స్వయంగా పరిశీ లించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పెన్షన్ దర ఖాస్తులకు ఆగస్టు 31 చివరి తేదీ కావున పట్ట ణంలోని అర్హులైన పౌరు లందరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమా వేశంలో మున్సిపల్ కమి షనర్, సంబంధిత అధికా రులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ
## ఇద్దరికి గాయాలు.. ఖమ్మం ఆసుపత్రికి తరలింపు



ఖమ్మం జిల్లా , కారేపల్లి , ఆగష్టు 22 (లోకల్ గైడ్ ) : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన శనివారం సింగరేణి మండల పరిధిలోని మధురానగర్ గ్రామం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందుకు చెందిన ఖాదర్ అలీ ద్విచక్ర వాహనంపై కారేపల్లి మీదుగా ఖమ్మం వైపు వెళ్తుండగా, ముచ్చర్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ రాంబాబు పనిమీద కారేపల్లి వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో మధురానగర్ గ్రామం వద్ద ఇరువురి ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఖాదర్ అలీ, రాంబాబు ఇద్దరూ గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన రాంబాబు ముచ్చర్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కాగా, ఖాదర్ అలీ ఇల్లందుకు చెందినవారు. ఆయన గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్‌గా పనిచేసినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిబి జవాబుదారీతనంతో కూడిన
## పోలీస్ సేవలు అందించాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ఆగస్టు 22:ప్రజలకు పోలీసులు పార దర్శకంగా జవాబుదారీ తనంతో కూడిన సేవలు అందించాలని నారాయణ పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.వార్షిక తని ఖీల్లో భాగంగా శనివారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సమగ్రంగా తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ సిబ్బంది పరేడ్‌ను నిర్వహించి వారి టర్న్ అవుట్‌ను ఎస్పీ పరిశీలిం చారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిం చాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రతి వ్యక్తి కి రిసెప్షన్ వద్ద తగిన విధం గా స్పందించి, ఫిర్యాదుల ను తప్పనిసరిగా ఆన్‌లై న్‌లో నమోదు చేయడంతో పాటు ఫిర్యాదుదారులకు రసీదు అందించాలని ఆదేశించారు.స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, మాల్ఖా నా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బం ది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తది తర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బం దితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వ హణ, పనితీరు, సంక్షేమాని కి సంబంధించినఅంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీ టీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవ స్థను సమర్థవంతంగా విని యోగిస్తూ నేరాల నియం త్రణతో పాటు ప్రజల భద్ర తను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణ కొరకు వి పి ఓ ఎస్ ప్రతి గ్రామంలో పర్యటి స్తూ సీసీ కెమెరాలు ఏర్పా టు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి కచ్చి తంగా కనీసం 4 కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ప్రజ లకు పారదర్శకమైన, సమ ర్థవంతమైన, జవాబుదా రీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజి బుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధా న్యత ఇవ్వాలని సూచిం చారు.మారుతున్న కాలా నికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగావినియోగించాలని, ముఖ్యంగా సి డి టి ఎం ఎస్2.0 వ-ఖుఎంప్ర్ముఖు, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశా ల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యా లనుపెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరి ష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్నిసమర్థవంతంగా వినియోగించాలని ఆదే శించారు.డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్ర తకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా సేవలందించాలని ఆదేశిం చారు.పర్యావరణ పరిర క్షణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బిడీఎస్పీ మహేష్, సీఐ శివశంకర్, ఎస్ఐ సతీష్ రెడ్డి,ఎస్ బి ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, సి డి ఎస్ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ-2 మన్యం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి
## ప్రభుత్వం పెద్దపీట: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఉట్నూరు ఆగస్టు దివ్యాంగుల సమగ్ర వికాసం, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్‌లో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను, పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అవసరమైన ఆధునిక పరికరాలు, సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, సమాజంలో వారు ఎవరిపైనా ఆధారపడకుండా ముందుకు సాగేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.అనంతరం దివ్యాంగులకు 30.68 లక్షల విలువగల 26 ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, పలువురుప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మందమర్రిలో నూతన కోర్టు భవనం ప్రారంభం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రతి ఒక్కరినీ గౌరవిద్దాం సంతోషంగా జీవిద్దాం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,మంచిర్యాల జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు.మందమర్రి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం నూతన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని,అహంకారం,చిన్నచిన్న విషయాలే అనేక గొడవలకు కారణమవుతున్నాయని అన్నారు.ప్రజలకు సత్వర న్యాయం అందేలా కేసుల పరిష్కారంలో వాయిదాల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు.అదేవిదంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు మందమర్రి,బెల్లంపల్లి పట్టణాల్లో నూతన కోర్టు భవనాల ప్రారంభంతో కేసుల పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పలువురు న్యాయమూర్తులు,న్యాయశాఖ అధికారులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 800 మీటర్ల పరుగులో పేరుపల్లి నైనిష్యకు బంగారు పతకం
## డీఏవీ నేషనల్ స్పోర్ట్స్-2026 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగష్టు 22 ( లోకల్ గైడ్ ) : డీఏవీ నేషనల్ స్పోర్ట్స్-2026లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన తాటి నైనిష్య ప్రతిభ చాటింది. 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. పేరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న నైనిష్య, డీఏవీ బీడీఎల్ భానూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచింది. 800 మీటర్ల పరుగులో ప్రత్యర్థులను అధిగమించి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. పేరుపల్లి గ్రామానికి చెందిన తాటి వెంకటేశ్వర్లు కుమార్తె అయిన నైనిష్య క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు, పేరుపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన నైనిష్యను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం... సంతోషంగా జీవిద్దాం.....

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటు సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు.శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ వీరయ్య,శారదా దేవి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల జిల్లా 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్,మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె నిరోష,రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ,మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం 3మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతు కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరు పక్కవారిని గౌరవించాలని,సమాజంలో గొడవలకు,కేసుల నమోదుకు మనిషి లోని అహం ప్రధాన కారణమని,ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు.మన ధర్మాలు,గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని,ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని పిలుపునిచ్చారు.న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని,చైతన్యవంతంగా,శక్తివంతంగా,ఆనందంగా బ్రతకాలని కోరారు.సింగరేణి కార్మికులు చీకటిలోని భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని,వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని మందమర్రి,బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు,న్యాయమూర్తులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,ప్రభుత్వ ప్లీడర్లు అందుబాటులో ఉన్నారని,కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.ముందుగా మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్,మంచిర్యాల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామోలీస్ ను పరిశీలించి,సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని,నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.తహసిల్దార్ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి,క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిర్ణీత సమయంలోగా జారీ చేయాలని తెలిపారు.సాదా బైనామా,భూభారతి,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిష్కరించాలని తెలిపారు.పెండింగ్ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించి,నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని,ఎస్ఐఆర్ ప్రక్రియ,రెవెన్యూ సంబంధిత పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పి ఆనంద్ మాదిగ మాజీ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ఎన్నిక

ఎమ్మార్ మండల అధ్యక్షునిగా ఎర్రం అమర్నాథ్

– అధికార ప్రతినిధిగా పెద్దింటి శ్రీకాంత్– ఎంఎస్ పి మండల అధ్యక్షులుగా గోవర్ధన్,

అధికార ప్రతినిధిగా పి.మధు మాదిగను

ఏకగ్రీవంగా



లోకల్ గైడ్, వికారాబాద్ : సెప్టెంబర్ 9న వరంగల్లో జరగబోయే ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల పరిచయ జాతీయ సదస్సును విజయవంతం చేసుకోవడంలో భాగంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో అమర్నాథ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ హాజరై నూతన కమిటీలను బలపరచడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ఎర్రం అమర్నాథ్ మరియు అధికార ప్రతినిధిగా పెద్దింటి శ్రీకాంత్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కౌకుంట్ల దీపక్ మాదిగఉపాధ్యక్షులుగా అనిల్ మరియు శ్రీకాంత్ జనరల్ సెక్రెటరీగా పిరంగి విజయ్, సెక్రటరీగా మీనెపల్లి సాయికుమార్ రాజేష్ లను కోశాధికారిగా ప్రశాంత్ లను ఎన్నుకోవడం జరిగింది.మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షులుగా గోవర్ధన్ మాదిగను అధికార ప్రతినిధిగా మధు మాదిగ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడిగా మనీ మాదిగను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సెప్టెంబర్ 9న వరంగల్ లో జరగబోయే నూతన మండల కమిటీల పరిచే జాతీయ సదస్సులు విజయవంతం చేసుకోవడంలో భాగంగా వికారాబాద్ జిల్లా నుండి అన్ని నూతన కమిటీలు హాజరు అవ్వాలని దానికి అనుగుణంగా ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయి నుండి యువతరంచే పటిష్టంగా నిర్మించి మాదిగ మాదిగ ఉపకులాల హక్కులు ఆత్మగౌరవం సామాజిక న్యాయం కొరకై ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ముందుండి జాతిని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం మన పైన ఉన్నదని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పిలుపునివ్వడం జరిగింది ప్రతి ఒక్క కార్యకర్త మందకృష్ణ మాదిగ గారి అడుగులో అడుగు జాతిని జాగృతం చేసి వివక్షత లేని సమ సమాజాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దారులు మండల అధ్యక్షులు నందు మరియు నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీల అధ్యక్షులు అధికార ప్రతినిధులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# ఉత్తమ తహశీల్దార్ కు సన్మానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే కు ఈనెల15న 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో జిల్లా ఉత్తమ అధికారి అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు శనివారం ఉత్తమ తహశీల్దార్ ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్,కాంగ్రెస్ నాయకులు చీటి సత్యంరావు,నలిమెల అశోక్ ,అంబటిపెల్లి రవీందర్,బొమ్మెన మల్లేష్,తాల్లపేట సర్పంచ్ కుర్సెంగ కళావతి,రాజుగూడ సర్పంచ్ జైనేని రాజవ్వ,ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి వార్డు సభ్యులు ముత్తె కుమారస్వామి,పత్తిపాక వినోద్,జైనేని భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరుణ ను సన్మా నించిన బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్




నారాయణపేట ఆగస్టు 23:పాలమూరు ఎంపీ డి కే అరుణ ను బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ శనివారం న్యూ ఢిల్లీలో జరి గిన జాతీయ పదాదికారుల సమావేశంలోసన్మానించారు.న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్అధ్యక్షతన జరిగిన నూతన జాతీయ పదాధి కారుల సమావేశంలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు.ఈ సమావేశానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాతీ య ఆఫీస్ బేరర్లు, తదిత రులు పాల్గొన్నారు.పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సీనియర్ నాయ కులను ఈ సందర్భంగా సన్మానించిన బీజేపీ జాతీ య అధ్యక్షులు నితిన్ నబీన్ కొత్తగా నియామక మైన బృందానికి శుభాకాం క్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా ఎంపీ డీకే అరుణను బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సన్మానిం చారు.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు.

# విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన ఉండాలి.

## మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన ఉండాలని జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత విజ్ఞాన మేళాలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ లను ప్రారంభించి,అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.చదువుతోనే ఎన్నోవిధాల జీవిత లక్ష్యాలను అధిగమించవచ్చని అన్నారు.విద్యార్థి దశలో చదువు తప్ప దేనికి ప్రాధాన్యత ఇవ్వకుండా చదువు పట్ల మక్కువతో ఇష్టపడి చదువుతు ఉండాలని తెలిపారు.ముఖ్యంగా సెల్ ఫోన్,టీవీలకు దూరంగా ఉండి ఉన్నత చదువుల లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేటర్లు షేర్ శ్రీలక్ష్మి,సుద్దమల్ల హరికృష్ణ,చిలువేరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల అభివృద్ధి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



కూసుమంచి, ఆగస్టు- 22: లోకల్ గైడ్:రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ అన్నారు.శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం




నారాయణపేట ఆగస్టు 22: రాజీమార్గం ద్వారా కేసుల ను త్వరితగతిన పరిష్కరిం చేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ , పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 12న నిర్వహించ నున్న మూడో జాతీయ లోక్ అదాలత్ ను విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. కక్షిదారు లు లోక్ అదాలత్ అవకాశా న్ని సద్వినియోగం చేసుకు నేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. జూన్ 20న నిర్వహించిన జాతీయ లోక్ఆదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,300 కేసులను పరిష్కరిం చి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 18వ ర్యాంకు సాధించిందని తెలి పారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసుఅధికారులు,సంబంధిత సిబ్బందిని అభినందిం చారు. సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదా లత్ లో క్రిమినల్ కాంపౌండ బుల్ కేసులు, సివిల్ కేసు లు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్బీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవా లని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కా ర ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలని తెలిపా రు. ఈ సమావేశంలో డీఎల్ ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వింధ్యనాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ , డీఈఈ రాములు,డి. శ్రీనివాసులు,ఆర్డీఓ ఆఫీస్ సిబ్బంది, పోలీసు అధికా రులు పాల్గొన్నారు.

# ప్రతి బాలబాలికకు భద్రమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత...




ఖమ్మం, ఆగస్టు- 22: లోకల్ గైడ్:ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం-2024 క్రింద బాలల సంరక్షణ అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రత్యేక అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, తల్లి కోడి తన రెక్కల కింద పిల్లలను పెట్టుకుని ప్రమాదాల నుండి ఎలా ఆప్యాయంగా కాపాడుకుంటుందో, సమాజంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అదే రీతిలో ప్రేమతో, బాధ్యతతో సంరక్షించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలపై, తమ ప్రాథమిక హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో చిన్న పిల్లలకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్' గురించి సరైన రీతిలో అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలన్నారు. అనవసరపు స్పర్శను గుర్తించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు.విద్యార్థుల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు (భయం, ఒంటరితనం, ఆందోళన) కనిపిస్తే టీచర్లు వెంటనే గమనించాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే మార్గదర్శకులుగా నిలవాలన్నారు.బాలల సంరక్షణ అధికారులు తమ విధులను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పిల్లలపై జరుగుతున్న వేధింపులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలన్నారు. "మొక్కై వంగనిది.. మానై వంగునా.." అనే సామెతను గుర్తు చేస్తూ, బాల్యం నుంచే పిల్లలకు మంచి నడవడిక, బుద్ధులు, నైతిక విలువలు నేర్పించడం చాలా అవసరమని తెలిపారు. బాల్యాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దితేనే వారి భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సమాజం చాలా వేగంగా మారుతోందని, దీనివల్ల బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయని అన్నారు. అధికారులందరూ చట్ట పరిధిని, తాజా నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్టాల అమలు క్షేత్రస్థాయిలో మాత్రమే స్పష్టమైన ఫలితాలను ఇస్తుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు. బాలల సంక్షేమం, హక్కుల కాపాడటంలో ఎలాంటి అలసత్వానికీ తావులేదని స్పష్టం చేశారు. ప్రతి బిడ్డకు సురక్షితమైన వాతావరణం కల్పించేలా జువైనల్ జస్టిస్ యాక్ట్, పోక్సో చట్టం వంటి విధానాలను బాధ్యతాయుతంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు డా. పి.పి. కృష్ణ అర్జున్, డా. జి.వి. మహేష్ నాథ్, వి. శ్రీనయ్య, ఎం. శ్రీనివాస్, ఎం. కల్పన, వి. శివ రంజని, టి. మురళి మోహన్, పి. దేవి మానస, షేక్ మీరా ఖాసీం సాహెబ్, కె. జ్యోతిర్మయి, బి. రజని, వై. బిందుప్రియ, ఏ. ప్రవీణ్, బి. నాగలక్ష్మి, జి. అఖిల గౌడ్, వి. దీప్తి, జి. నిష్క, బి. నాగ సుమ బాల, వి. లావణ్య, జిల్లా బాల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో సొంత భూమి కలకు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భరోసా

రూ.2 లక్షల నుంచే ఫార్మ్ ల్యాండ్ ప్లాట్లు.. ప్రకృతి, పెట్టుబడి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు

15 ఏళ్ల అనుభవంతో నాణ్యత, పారదర్శకత, కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యం: ఎం.డి. జె. చెన్నకేశవులు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)సొంత భూమి ఉండాలనే ప్రతి సామాన్య కుటుంబం కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అందుబాటు ధరల్లో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. తక్కువ పెట్టుబడితో భూమిని సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ, ప్రకృతి వాతావరణం, భవిష్యత్ అవసరాలు, పెట్టుబడి విలువను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులను రూపొందిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె. చెన్నకేశవులు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగంలో 15 సంవత్సరాల అనుభవంతో నాణ్యత, పారదర్శకత, కస్టమర్ సంతృప్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రాజెక్టులనుఅభివృద్ధిచేస్తున్నామనిఆయనపేర్కొన్నారు. ప్రస్తుతం జనగామలోని మాధారం, నిడికొండ ప్రాంతాలతో పాటు నారాయణఖేడ్, షాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రూ.2 లక్షల నుంచే పెట్టుబడికి అవకాశంమధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు కూడా భూమి కొనుగోలు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఒక గుంట స్థలం రూ.2 లక్షల నుంచే, అలాగే 121 చదరపు గజాల ఫార్మ్ ల్యాండ్ రూ.3 లక్షలనుంచేఅందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.తక్కువ మొత్తంతో భూమిని సొంతం చేసుకుని, భవిష్యత్‌లో పిల్లల విద్య, కుటుంబ అవసరాలు, ఆర్థిక భద్రతకు ఉపయోగపడేలా పెట్టుబడిని



రూపొందించుకోవచ్చని సంస్థ సూచిస్తోంది.ప్రకృతితో అనుబంధమే ప్రత్యేకతగోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టుల్లో ప్రకృతికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇప్పటికే మామిడి, జామ తదితర పండ్ల చెట్లు ఉన్న భూములను ఎంపిక చేస్తూ, ఎర్ర నేలతో కూడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది.121 చదరపు గజాల స్థలంలోనూ మామిడి, జామ వంటి చెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. ప్రకృతిమధ్యలోభవిష్యత్‌లో ఫార్మ్ హౌస్ నిర్మించుకోవాలని వారికి కూడా ఈ ప్రాజెక్టులు అనుకూలంగా ఉంటాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధికేవలం భూమి విక్రయానికే పరిమితం కాకుండా, ప్రాజెక్టుల్లో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ తదితర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది.ప్రాజెక్టుల అభివృద్ధిని సంబంధిత నిబంధనలు, అనుమతులు, వర్తించే డీటీసీపీ ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతున్నామని వెల్లడించింది.ప్రధాన రహదారులకు అనుసంధానంప్రాంతాల ఎంపికలో రహదారి అనుసంధానానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ తెలిపింది. జనగామ ప్రాంతంలోని ప్రాజెక్టులు వరంగల్ హైవేకు సమీపంలో ఉండగా, నారాయణఖేడ్ ప్రాజెక్టులు నాందేడ్ హైవేకు, షాద్‌నగర్ ప్రాజెక్టులు బెంగళూరు హైవేకు సమీప ప్రాంతాల్లో ఉన్నట్లు సంస్థ పేర్కొంది.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్ అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, ప్రధాన రహదారుల అనుసంధానాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టుల కోసం ప్రాంతాలను ఎంపిక చేస్తున్నట్లు తెలిపింది.ప్రత్యక్ష విక్రయాలు.. పారదర్శకతకు ప్రాధాన్యంకస్టమర్లకు మరింత పారదర్శకత కల్పించేందుకు గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ద్వారా ప్రత్యక్ష విక్రయాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు. ప్రాజెక్టుల నిర్వహణ విషయంలోనూ కస్టమర్లపై భారం తగ్గించే విధంగా ప్రారంభంగా మూడు సంవత్సరాల పాటు నిర్వహణ రుసుము తీసుకోకుండా, అనంతరం కనీస నిర్వహణ రుసుముతో నిర్వహణ చేపట్టనున్నట్లు వెల్లడించారు."సొంత భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదు.. కుటుంబ భవిష్యత్‌కు భరోసా. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఫార్మ్ ల్యాండ్‌ను సొంతం చేసుకునే అవకాశాన్ని మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు అందించడమే మా లక్ష్యం. పిల్లల భవిష్యత్, విద్య, కుటుంబ ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కుటుంబం తమకు సాధ్యమైన పెట్టుబడితో భూమిని సొంతం చేసుకోవాలి" అని గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జె. చెన్నకేశవులు తెలిపారు.సంప్రదించడానికి:జె. చెన్నకేశవులుమేనేజింగ్ డైరెక్టర్ గోల్డెన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ఫోన్: 77024 30519

# ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం ఖిల్లాపై పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు, సౌకర్యాలు అభివృద్ధి చేయాలి

స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు, క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

పర్యాటకుల కోసం అనువైన పార్కింగ్ స్థలాన్ని తహసీల్దార్ గుర్తించాలి

రోప్ వే నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగా ప్రణాళిక చేసుకుని పనుల్లో జాప్యం లేకుండా చూడాలి

షీట్ రాక్ ప్రాంతంలో జియాలజిస్ట్‌తో సమన్వయం చేసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించాలి

ఖమ్మం, ఆగస్టు -22: లోకల్ గైడ్:ఖిల్లా రోప్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖిల్లా రోప్ వే నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, జరుగుతున్న నిర్మాణ ప్రక్రియ, పనుల పురోగతి తదితర వివరాలను సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖిల్లా పైకి వెళ్లి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రోప్ వే నిర్మాణ పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగానే పక్కా ప్రణాళికతో సమకూర్చుకోవాలని, మెటీరియల్ కొరత కారణంగా పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి దశ పనులను పూర్తి చేసేలా పక్కా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.రోప్ వే నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖిల్లా ప్రాంతంలో షీట్ రాక్ ఉన్నందున జియాలజిస్ట్‌తో సమన్వయం చేసుకుని భౌగోళిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.రోప్ వే నిర్మాణం అత్యంత పటిష్టంగా, సురక్షితంగా ఉండేలా అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు

**.ఖమ్మం ఖిల్లాపై పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేయాలి:**

ఖమ్మం ఖిల్లాకు మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కార్యక్రమాలు, సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖిల్లాపై స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, దీనివల్ల సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కల్పించడంతో పాటు పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లాపై ఒక క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా పర్యాటకులకు అవసరమైన ఆహార, త్రాగునీటి సౌకర్యాలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు.పర్యాటకుల వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఖిల్లాకు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ప్రాంతాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఆలకమర్రి రెంరెడ్డి



## 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

### షరతులు లేకుండా పింఛన్ దరఖాస్తులు స్వీకరించాలి.. చేనేత సహకార సంఘం ఆమనగల్లు అధ్యక్షులు గాజుల శ్రీనివాస్



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 22: చేనేత వృత్తినే నమ్ముకుని చిన్ననాటి నుంచి మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వెంటనే వృద్ధాప్య పింఛన్ అందించాలని చేనేత సహకార సంఘం ఆమనగల్లు అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మరి చేనేత సహకార సంఘం సభ్యులు. ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పింఛన్ పథకంలో ఉన్న నిబంధనలను సడలించి, అర్హులైన ప్రతి కార్మికుడికి పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.చేనేత కార్మికులు చాలామంది చిన్న వయసులోనే, సుమారు 12 సంవత్సరాల నుంచే మగ్గం నేస్తూ వృత్తిలో కొనసాగుతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి మగ్గంపై కష్టపడి పనిచేయడం వల్ల 50 సంవత్సరాలకే కంటి చూపు మందగించడం, శారీరకంగా బలహీనపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ చేనేత వృత్తినే ఆధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు.గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అందించే విధానం అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొత్త పింఛన్ల విషయంలో అనేక మంది చేనేత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని, అయితే చేనేత సహకార సంఘంలో సభ్యుడిగా ఉండాలనే నిబంధన వంటి షరతులను తొలగించాలని కోరారు. సహకార సంఘాల్లో సభ్యత్వం లేకపోయినా మగ్గం నేస్తూ జీవిస్తున్న నిజమైన చేనేత కార్మికులను గుర్తించి వారికి కూడా పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.జాయింట్ డైరెక్టర్‌ను కలిసిన చేనేత ప్రతినిధులుఈ నెల 21న తెలంగాణ రాష్ట్ర చేనేత ప్రతినిధులు చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎన్.వి. రావును కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. చేనేత కార్మికులకు చేనేత చేయూత, చేనేత బీమా పథకాలు అందించాలని, ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.చేనేత రంగాన్ని, వేలాది కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన చేనేత కార్మికుడి నుంచి ఎలాంటి అనవసరమైన షరతులు లేకుండా పింఛన్ దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పింఛన్ మంజూరు చేయాలని చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు."చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యం.. చేనేతను కాపాడితేనే వేలాది కుటుంబాల జీవనాధారం కాపాడినట్లవు తుంది" అని వారు పేర్కొన్నారు.

## సన్న రకాల వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్!

### సెప్టెంబర్ 10లోగా పంట వివరాలు నమోదు చేసుకోవాలి.. ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 22: తెలంగాణ ప్రభుత్వం సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన ఏడు ప్రాధాన్యత రకాల వరిని సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందించనున్నట్లు ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ బోనస్ పొందేందుకు అర్హులైన రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఏడు రకాల సన్న వరికి బోనస్ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాల వరి పంటల్లో ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా), బీపీటీ 5204 (సాంబా మసూరి), కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకాలు ఉన్నాయని తెలిపారు.ఈ రకాలను సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద నమోదువరి విత్తనాలను డీలర్ల వద్ద కొనుగోలు చేసి సాగు చేసిన రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్లను సంప్రదించి ఆన్‌లైన్‌లో పంట వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.అదేవిధంగా విశ్వవిద్యాలయాల నుంచి లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకుని సన్న రకాల వరిని సాగు చేసిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలను) సంప్రదించి పంట వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.సెప్టెంబర్ 10 చివరి గడువుసన్న రకాల వరి పంట నమోదు ప్రక్రియకు 2026 సెప్టెంబర్ 10వ తేదీ చివరి గడువు అని అధికారులు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా పంట వివరాలు నమోదు చేసుకున్న రైతుల వివరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, ధాన్యం కొనుగోలు సమయంలో అర్హత ఉన్న రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.అయితే నిర్ణీత గడువులోగా పంట వివరాలను నమోదు చేసుకోని రైతుల ధాన్యానికి కొనుగోలు సమయంలో బోనస్ వర్తించదని అధికారులు స్పష్టం చేశారు.కావున ఆమనగల్లు మండల పరిధిలో సన్న రకాల వరిని సాగు చేసిన రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది.రైతుల కోసం వ్యవసాయ విస్తరణ అధికారుల సంప్రదింపు నంబర్లునికిత -- వ్యవసాయ విస్తరణ అధికారి, ఆమనగల్లు: 6305920207మీనాక్షి -- వ్యవసాయ విస్తరణ అధికారి, రాంనుంతల క్లస్టర్: 6305920210భూదేవి -- వ్యవసాయ విస్తరణ అధికారి, ఆకుతోటపల్లి క్లస్టర్: 6305920208ప్రభావతి -- వ్యవసాయ విస్తరణ అధికారి, పోలేపల్లి క్లస్టర్: 6305920209

## పోలీసుల సహకారం అందించాలి

### సిఐ ని కలిసిన హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ సభ్యులు




గండిపేట్, ఆగస్టు 22 (లోకల్ గైడ్): ప్రజల రక్షణకు పోలీసుల సహకారం అందించాలని హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ సభ్యులు నార్సింగి సి ఐ డి విష్ణువర్ధన్ రెడ్డిని కోరారు. శనివారం నార్సింగి సర్కిల్ పోలీస్ స్టేషన్ సీఐ విష్ణువర్ధన్ రెడ్డిని ఆల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ సభ్యులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందిస్తూ మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు పరస్పర గౌరవం సహకారం సానుకూలమైన కమ్యూనికేషన్ ఉండాలని సిఐని కోరారు. ఈ సందర్భంగా సిఐ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, లింగరాజు, అయ్యప్ప రెడ్డి, సుబ్బారావు, గోవర్ధన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అకాడమీలో రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు



గండిపేట, ఆగస్టు 22 (లోకల్ గైడ్ ):రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ అధికారులు ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అకాడమీ ప్రాంగణంలోని రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విగ్రహానికి అకాడమీ అధికారులు, ఆర్‌బీవీఆర్‌ఆర్



ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పోలీస్ వ్యవస్థకు వెంకట రామిరెడ్డి ఆదర్శంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి పేరు తెలంగాణ పోలీస్ అకాడమీకి, మొత్తం పోలీస్ వ్యవస్థకు నిరంతర స్ఫూర్తినిస్తోందని అన్నారు.పేదలు, బలహీన వర్గాల ప్రజలకు వెంకట రామిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని, పోలీస్ సేవలకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శిక్షణార్థుల సంక్షేమం కోసం ఆయన ఏర్పాటు చేసిన నిధి ద్వారా శిక్షణార్థుల పట్ల ఆయనకున్న శ్రద్ధ, దూరదృష్టి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు.అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆయన పేరుతో తెలంగాణ పోలీస్ అకాడమీని మరింత అభివృద్ధి చేసుకోవడం గర్వకారణమని, భవిష్యత్ పోలీస్ అధికారులకు ఆయన జీవితం, సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

### విద్యారంగంలో విశేష సేవలు:::::

ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేసేందుకు అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, ఎంతోమందికి విద్యావకాశాలు కల్పించిన ఆయన సేవలను కొనియాడారు. సమాజ సేవ, విద్యాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.అనంతరం ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డిలకు తెలంగాణ పోలీస్ అకాడమీ తరపున జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, జగదీశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు.. బాణాసంచాతో సంబరాలు



--- లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 22: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆమనగల్లులో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి చిరంజీవి అభిమానుల అసోసియేషన్ అధ్యక్షుడు బికుమాండ్ల నరసింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బికుమాండ్ల నరసింహ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు బాణాసంచా పేల్చుతూ, ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిరంజీవి సినీ రంగంలో తనదైన ముద్ర వేయడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తూ అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గిరి యాదవ్, అంకం సత్యం, చందు నాయక్, హరి, నాజర్, రఫీ, మహేష్, నరేష్, మహేందర్, గోపాల్, వెంకటేష్ తదితర చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం.. జిల్లా.అద్యక్షులు చల్లా నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో

### సమావేశ్యశీలో పాల్గొన్న షాద్ నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శి ఎర్రవరం అంజిరెడ్డి.....





లోకల్ గైడ్ న్యూస్ 22 కొందుర్గ్‌కర్మన్ ఘాట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంజరిగింది ఈ సమావేశానికి షాద్నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శి ఎర్రవరం అంజిరెడ్డి పాల్గొన్నారు ఈరోజు జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ముఖ్యాతిథిగా గౌరవ ఎఐసిసి నియమించిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ,రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నికల పరిశీలకులు సివి మోహన్ పాల్గొన్నా సమావేశములో పలు అంశాలు చర్చించారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని,ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం,కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం,కార్యకర్తల సమస్యల పరిష్కారం,రాబోయే కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించాడం చాలా సంతోషంగా ఉందని అన్నారు..డీసీసీ అధ్యక్షుల నియామకానికి సంబంధించి అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు మరియు ప్రతి డివిజన్,ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి,ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే దిశగా సమష్టిగా ముందుకు సాగాలని నిర్ణయించాం అని తెలిపారు..

## ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదికలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఆయన మాట్లాడుతు ఇటీవల మంచిర్యాలలో జరిగిన కళాకారుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నామని,శనివారం పూర్తిస్థాయి జిల్లా కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్,అధ్యక్షుడు చొప్పదండి కిషన్,ప్రధాన కార్యదర్శి బబ్బెర రాజేందర్,నూతన మహిళా జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షురాలు బంద శాంకరి,అధ్యక్షురాలు దుర్గం లక్ష్మి,ప్రధాన కార్యదర్శి దుర్గం భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు,సీనియర్ కళాకారులు,జానపద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇచ్చే అర్హత తనకు లేదు. తనపై వచ్చిన ఆరోపణలు నిజం కాదు.

### వారి కుటుంబ తగాదాలు నా పై రుదడం సరికాదు సరికాదు.

### నల్లగొండ డిప్యూటీ తాసిల్దార్ మొగిలి విజయ శేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తన పై వచ్చిన ఆరోపణ లు సరి కాదని నిజం లేదని నల్లగొండ డిప్యూటీ తాసిల్దార్ మొగిలి విజయ్‌శేఖర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవమైతే దేనికైనా సిద్ధమని డిప్యూటీ తహసీల్దార్ మొగిలి విజయ్‌శేఖర్ స్పష్టం చేశారు.ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేసే అధికారం తనకు లేదని.. సంబంధిత అధికారం ఉన్నతాధికారులకే ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న వివాదాలను తనపై రుద్దడం సమంజసం కాదన్నారు .మార్చి 18న ఎమ్మార్వో కార్యాలయం నుండి ఇరుపక్షాలకు నోటీసులు జారీచేసినట్లు డిప్యూటీ తాసిల్దార్ మొగిలి విజయశేఖర్ తెలిపారు ఇరు పక్షాలను ఆర్డీవో సమక్షంలో విచారణలకు హాజరుకావాలని ఉన్నతాధికారులు సూచించినట్లు డిప్యూటీ తహసీల్దార్ వెల్లడించారు .ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదా నిలిపివేయడంలో తనకు ఎలాంటి అధికార పరిధి లేదని స్పష్టం చేశారు.తనపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని.. తనపై కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని విజయ్‌శేఖర్ పేర్కొన్నారు.

## హజ్రత్ అచ్చుమియా దర్గా 580వ ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న పి. కార్తీక్ రెడ్డి



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): శాస్త్రిపురం డివిజన్ పరిధిలోని హాసన్ నగర్‌లో హజ్రత్ అచ్చుమియా దర్గా 580వ ఉర్స్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి పాల్గొని హజ్రత్ అచ్చుమియా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఉర్స్ ఉత్సవాలకు హాజరైన భక్తులను, దర్గా నిర్వాహకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యం, సోదరభావం, శాంతి నెలకొనాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్, శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రమ్ ఖాన్, కాటేదాన్ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు సాదిక్ బిన్ యూసుఫ్, షేక్ నయీమ్, ఫెరోజ్, నజీబ్, జాఫర్, దస్తగిర్, అబ్దుల్ రెహమాన్, సయ్యద్ అమీర్, ఇబ్రహీం, మొహమ్మద్ హుస్సేన్, మహబూబ్, సుభాన్, ఖలీల్, కరీమ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి రెడ్‌క్రాస్ సొసైటీ లక్ష ఆర్థిక సహాయం



నారాయణపేట ఆగస్టు 22:నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న విద్యార్థి పాము కాటుకు గురై మృతి చెంది న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్య క్షురాలు సి.హెచ్. ప్రియాంక, ఆదేశాల మేరకు శనివారం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో బాధిత కుటుంబాని కి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.విద్యార్థి కుటుంబంలోని జీవించి ఉన్న ఇద్దరు సోద రులైన 5వ తరగతి, 2వ తరగతి చదువుతున్న చిన్నారుల పేరిట ఎస్‌బీ ఐలో ఒక్కొక్కరికి .50 వేల చొప్పున రెండు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను ఏర్పా టు చేశారు. ఈ బాండ్లను విద్యార్థుల తల్లిదండ్రులు పిచ్చిగుంట్ల గురునాథ్ దంపతులకు జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులను అభి నందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు మాన వతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించ డంలో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలని సూచించా రు.అనంతరం జిల్లా రెడ్‌క్రా స్ సొసైటీ సభ్యత్వ నమో దు, జిల్లా బాడీ ఎన్నికల నిర్వహణ తదితర అంశా లపై సమావేశంలో సమీక్షిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మ న్ కొట్టం సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ సరఫ్ నాగరా జ్, కోశాధికారి డాక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆత్మారం ఎడ్కే, ప్యాట్రన్ శ్రీ హరినారాయణ భట్టాడ్, వై ఆర్ సి,జే ఆర్ సి కోఆర్డి నేటర్లు జొన్నల సుభాష్, నందుపాటిల్, సభ్యులు శ్రీనివాస్ లాహోటి, యూసు ఫ్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు : ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కొండా సుష్మిత బహిరంగ క్షమాపణ చెప్పాలి

రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను అడ్డుకోవడం రాజకీయ దిగజారుడుతనమే



ఖమ్మం జిల్లా, సింగరేణి (కారేపల్లి) , ఆగస్టు 22 (లోకల్ గైడ్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కొండా సుష్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదని ఆయన మండిపడ్డారు. కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను, ప్రజాప్రతినిధుల నిర్ణయాలను విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే రాజకీయ విమర్శలు హుందాగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. రాజకీయ విభేదాలను వ్యక్తిగత దూషణల స్థాయికి తీసుకెళ్లడం సరికాదని రాందాస్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవాన్ని కించపరిచేలా ఎవరైనా మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా విమర్శలు చేయాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

### అమెరికా పర్యటనను అడ్డుకోవడం సరికాదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు కల్పించడం, తెలంగాణకు కొత్త అవకాశాలను సాధించడం కోసం ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేపట్టే ఇలాంటి పర్యటనలకు రాజకీయాలకు అతీతంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్‌లు




ఖమ్మం జిల్లా వైరా ఆగస్టు 22 : లోకల్ గైడ్:లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, గ్రేట్ విజన్, అవని క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం అందించారు. వైరా బ్రాహ్మణపల్లికి చెందిన చిన్మయి రెడ్డికి విద్యా అవసరాల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం, గండగలపాడు గ్రామానికి చెందిన పూర్ణకాంటి లక్ష్మణుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం ణజజ హెల్త్ సెల్ చైర్మన్, లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని, అవసరాల్లో ఉన్న వారికి తమవంతు సహాయం అందించడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో లయన్ ఉంద్రు శ్యాంబాబు, లయన్ నూకల వాసు, లయన్ ఉంద్రు వరలక్ష్మి,ూలు కొల్లా రాంబాబు, ఉయ్యూరు రామకృష్ణ, గద్దె నీరజ, కొదుమూరి రవి, సుగ్గల మాధవి, జాలా పుల్లారావు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సుద్ధ కర్మాగారంలో పడి మహిళా మృతి. - పెద్దెముల్ మండలంలో ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్.సుద్ధ ఫ్యాక్టరీలో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండలం రుద్రారం గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం... గట్టేపల్లి చంద్రకళ అనే మహిళ అదే గ్రామానికి చెందిన బుగ్గారెడ్డి అనే వ్యక్తి శుద్ధ ఫ్యాక్టరీలో కూలి పనుల నిమిత్తం వెళ్ళింది. ప్రమాదవశాత్తు ఈరోజు మధ్యాహ్నం మహిళ చిర కొంగు ఫ్యాక్టరీలో పడి మృతి చెందినట్లు తెలిపారు. చంద్రకళ మృతితో రుద్రారం గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా సూరవరం వర్ధంతి వేడుకలు



బెల్లంపల్లి (లోకల్ గైడ్) సిపిఐ అగ్ర నాయకులు అమరజీవి ససూరవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు పట్టణ కార్యాలయంలో పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య లు మాట్లాడుతు విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలు కలిగి విద్యార్థులను ఉద్యమాల వైపు నడిపించిన గొప్ప నాయకుడు ఆయన అన్నారు.ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడిగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని,ఎన్నో విద్యార్థి ఉద్యమాలను నడిపించి,పార్లమెంటు సభ్యునిగా 2దఫాలు నల్గొండ పార్లమెంటు నియోజవర్గం నుండి ఎన్నికై పార్లమెంట్లో ఎన్నో ప్రజా సమస్యలపై తన గళం విప్పిన నేత అని ఆయన సేవలను కొనియాడారు.ఆయన నాయకత్వంలో పార్టీని అన్ని రంగాలలో విస్తృత పరిచిన మహోన్నత నేత అని,ఆయన చూపిన మార్గంలో ఆయన ఆశయాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబు,రాజేశం,రాధాకృష్ణ,రాజేందర్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత, సైబ ర్ సేఫ్టీ, ఆర్థిక అక్షరాస్య తపై ప్రత్యేక దృష్టి.

### పదిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం. జిల్లా కలెక్టర్ ప్రియాంక.

నారాయణపేట ఆగస్టు 22:పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృ ద్ధికి వినూత్న కార్యక్రమా లను నిరంతరం చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారు లను, పాఠశాలల ప్రధానో పాధ్యాయులను జిల్లా కలె క్టర్ ప్రియాంక ఆదేశించారు.ప్రతి పాఠశాల ప్రతి నెల తాము చేపట్టిన ఉత్తమ కార్యక్రమాలు, వాటి ద్వారా సాధించిన ఫలితాలు, విద్యార్థుల్లో వచ్చిన మార్పులు, తదుపరి నెల లో చేపట్టనున్న కార్యక్రమా లతో కూడిన ప్రెజెంటేషన్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నెలవారీ సమీక్ష సమావేశాల్లో ప్రతి పాఠశాల నుంచి ప్రతిని ధులు తమ కార్యక్రమా లను ఇతర పాఠశాలలతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా లోని 19 పీఎం శ్రీ పాఠశా లల హెచ్ ఎం లతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావే శంలో జిల్లా కలెక్టర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపాఠశాలల్లో బాలికలకు సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్పై వచ్చే వారంలోనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచిం చారు. అవసరమైతే సంబంధిత రంగంలో నిపుణులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రద ర్శనాత్మకంగా అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులను తరగతుల వారీగా సమూహాలుగా విభజించి, వారికి అవసరమైన భద్రతా అంశాలపై స్పష్టమైన అవ గాహన కల్పించాలని తెలి పారు.విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొందిం చేందుకు పిగ్గీ బ్యాంక్ కార్య క్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డబ్బు విలు వ, పొదుపు, ఆర్థిక నిర్వ హణ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించాలని తెలిపారు.తదుపరి సమీ క్షలో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏం బోధించా రు, వారు ఎంతవరకు అర్థం చేసుకున్నారు, వారి ప్రవర్త నలో ఎలాంటి మార్పు వచ్చింది, ఇకపై ఏం చేయ బోతున్నారు అనే అంశాల ను ప్రెజెంటేషన్‌లో చూపిం చాలని సూచించారు.చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీపై అవగాహనఅక్టోబర్--నవంబర్ నెలల్లో చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీ, స్వీయ రక్షణ కార్యక్రమా లను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించా రు.స్థానిక పోలీస్ శాఖ, సైబర్ వింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు సైబర్ నేరా లు, ఆన్‌లైన్ భద్రత, సంబంధిత చట్టాలు, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.అవసరమైన చోట స్థానిక ఎస్ఐలు, సైబర్ నిపుణు లను పాఠశాలలకు ఆహ్వా నించి ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవా లని సూచించారు.నిధులను సద్వినియోగం చేయాలిపీఎం శ్రీ పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ గ్రాంట్లను అత్యంత జవాబుదా రీతనం, పారదర్శకతతో, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా సద్విని యోగం చేయాలని సూచిం చారు.గ్రీనరీ, పాఠశాలల సుందరీకరణ, క్లబ్బుల ఏర్పాటు, విద్యార్థుల కార్య కలాపాలు, లైబ్రరీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర కార్య క్రమాలకు అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు.నిధులు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా, వాటి ద్వారా పాఠశాలలో ఎలాం టి కార్యక్రమాలు చేపట్టారు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం కలిగింది, ఎలాంటి ఫలితాలు సాధిం చారు అనే విషయాలను ప్రతి నెల నివేదికలో పొందు పరచాలని సూచించారు.10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంపీఎం శ్రీ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశా రు.విద్యార్థుల సామర్థ్యాన్ని బేస్‌లైన్ సర్వే ఆధారంగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి స్థాయిని గుర్తించి విద్యార్థి వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.విజువల్ లెర్నింగ్, ఎస్ ఎల్ ఎంలు, ప్రయోగాత్మక బోధన వంటి ఆధునిక పద్ధతులను ఉప యోగించి విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించా లని సూచించారు. ప్రతిభా వంతులైన విద్యార్థులను కూడా గుర్తించి వారి సామ ర్థ్యాన్ని మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళిక రూపొం దించాలన్నారు.ప్రతి కార్యక్రమానికి డాక్యుమెంటేషన్ తప్పనిసరిపాఠశాలల్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంబం ధించిన ఫొటోలు, హాజరు వివరాలు, రిజిస్టర్లు, ఫిర్యా దు పట్టికలు, సమావేశాల వివరాలు, కార్యక్రమ నివే దికలు వంటి డాక్యుమెం టేషన్‌ను సక్రమంగా నిర్వ హించాలని కలెక్టర్ సూచిం చారు.ప్రతి నెల పాఠశాల స్థాయి నుంచి మండల/జిల్లా స్థాయికి నివేదికలు సమర్పించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలి పారు. ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు విజయవం తమైతే వాటిని ఇతర పాఠ శాలలకు కూడా విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల తన కార్యక్రమా లను ఒకదానితో ఒకటి పోటీగా కాకుండా ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకునే విధంగా పని చేయాలని సూచించారు.ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసి పీఎం శ్రీ పాఠశాలలు జిల్లాలో ఆదర్శ పాఠశాలలుగా నిలిచేలా ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచే యాలని కోరారు.తదుపరి సమావేశానికి కార్యాచరణ నివేదికతదుపరి సమీక్ష సమా వేశంలో ఈ నెలలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు, ఎదురైన సమ స్యలు, పెండింగ్ అంశాలు, తదుపరి నెలలో చేపట్టను న్న కార్యక్రమాలపై స్పష్ట మైన ప్రెజెంటేషన్ ఇవ్వా లని సూచించారు.అలాగే అవసరమైన చోట విద్యాశా ఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకు నేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.పీఎం శ్రీ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో పాటు విద్యా ర్థుల భద్రత, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఆర్థిక అవ గాహన, సాంకేతిక పరిజ్ఞా నం వంటి అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దే ఆదర్శ విద్యాసంస్థలుగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని ఆమె సూచించా రు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవిం ద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, గురుకుల పాఠశాలలు,

కళాశాలల జిల్లా సమన్వయకర్త నాగ మణిమాల, ఎంఈవో లు, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## గణేష్ శోభయాత్ర జరిగే బాలాపూర్ నుంచి ఇంజన్ బౌలి వరకు రోడ్డును పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం

**నిమజ్జనం జరిగే పత్తికుంట, పల్లె చెరువు, రాజన్న బావి, కిస్మత్ పూర్ మూసి, పీరంచెరువు ప్రాంతాల సందర్శన. గణేష్ నిమజ్జనోత్సవాలకు రూ. 10 కోట్లు మంజూరు.**

**సివిల్ వర్క్స్ కు మరో రూ.10 కోట్లు -రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**




రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): గణేష్ నిమజ్జనోత్సవాల ఊరేగింపు సాగే బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్ నుమా మీదుగా ఇంజన్ బౌలి వరకు ఉన్న రహదారిని రోడ్డులో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, కరెంటు తీగెలను రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపు ర్యాలీ సందర్భంగా చేపట్టాల్సిన పనులు సకాలంలో చేయడానికి శనివారం ఈ ప్రాంతాల్లో పర్యటించారు. అదే విధంగా రాజన్న రాజన్న బావిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిమజ్జనానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా రాజేంద్ర నగర్ లోని పల్లె చెరువు వద్ద క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ లైట్ల ఏర్పాటు, గుర్రపు డెక్క తొలగింపు, ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలోని పత్తి కుంట ను సందర్శించారు. పత్తి కుంటలో వేల సంఖ్యలో వినాయక నిమజ్జనాలు జరిగే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్రేన్ ల ఏర్పాటుతో పాటు, విద్యుత్ లైట్లు, పారిశుధ్య నిర్వహణ బాగుండేలా చూడాలన్నారు. పీరం చెరువు, కిస్మత్ పూర్ మూసి వద్ద ఏర్పాటు చేయనున్న నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలించారు.

### నిమజ్జనోత్సవాలకు రూ.10 కోట్ల తో పనులు:

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో సెప్టెంబర్ 14న నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి, నిమజ్జనోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. క్రేన్లు , విద్యుత్ లైట్ల ఏర్పాటు, ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులు గుర్రపు డెక్క తొలగించడం ఇలా వివిధ పనులను చేపట్టడానికి ఈ నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం జరిగిన అనంతరం వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. నిమజ్జనం ఊరేగింపు సాగే ప్రధాన రహదారులతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా రోడ్లను వేయడానికి మరో రూ. 10 కోట్ల పనులకు అనుమతులు తీసుకున్నామన్నారు.

### చెరువు లలో గుర్రపు డెక్కను తొలగిస్తున్నాం

మీరాలం చెరువు తో పాటు బాలాపూర్ చెరువు, శివరాంపల్లి శిలాన్ చెరువు, పల్లె చెరువు లలో ఉన్న గుర్రపు డెక్క ను తొలగిస్తున్నాం అని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ వెంకట శేషయ్య, డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, పాపయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు కార్యాచరణ చేపట్టాలి

## అన్ని వయస్సుల వారికి ఫిజికల్ లిటరసీని అందించడమే లక్ష్యం

**యువతతో పాటు చిన్నారులు, వృద్ధులు కూడా శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి-యంగ్ ఇండియా ఫిజికల్ ఏడ్యూకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కిషోర్ గోపినాథ్.**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణలో అన్ని వయస్సుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు.జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సహకారంతో శనివారం రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువత క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే ఉద్దేశించిందని కాదన్నారు. చిన్నారులు, యువత, వృద్ధులు సహా అన్ని వయస్సుల వారు శారీరక చైతన్యాన్ని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా చేయడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు.ఆధునిక క్రీడలతో పాటు గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను కూడా ప్రోత్సహించి, ప్రజల్లో శారీరక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఫిజికల్ లిటరసీని అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్‌తో యూనివర్సిటీ భాగస్వామ్యం చేసుకుందని తెలిపారు. ప్రతి జిల్లాలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారులు సమన్వయంతో అన్ని వయస్సుల ప్రజలకు ఫిజికల్ లిటరసీని చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని వైస్ ఛాన్సలర్ సూచించారు. జిల్లా స్థాయి ఫిజికల్ లిటరసీ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తూ జిల్లా కలెక్టర్, సామాజిక ప్రభావశీలులు, వివిధ ప్రచార కార్యక్రమాలతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన డేటాబేస్‌ను రూపొందించుకుని వనరుల వ్యక్తులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ గవర్నెన్స్ ఙ హెచ్ఆర్ ప్రతినిధి అమిత్ మాలిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 50 దేశాల్లో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఫిజికల్ లిటరసీ అనేది శరీరం, మనస్సు, హృదయం సమన్వయంతో కూడిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ మూడు అంశాలే ప్రతి వ్యక్తి ఫిజికల్ లిటరసీ ప్రయాణానికి పునాదులని వివరించారు.ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువతకు సంబంధించిన క్రీడా కార్యకలాపం కాదని, అన్ని వయస్సుల వారు ప్రతిరోజూ చురుకుగా ఉండి తమ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జీవన విధానమని అమిత్ మాలిక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాల అధికారి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి జి. శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: జిలకమర్రి రాంరెడ్డి



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలి ...

### తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 22: రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతోందని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్లు వాడకంలో లేని రైతులు, పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులు, డిజిటల్ పరిజ్ఞానం కాని రైతులు ఈ యాప్ ద్వారా ఎరువులు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యలు, సర్వర్ డౌన్ సమస్యల వల్ల ఎరువులు సకాలంలో అందడం లేదని, వెంటనే యాప్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. పాత మాన్యువల్ విధానం ద్వారా ఎరువుల దుకాణాల వద్దే నేరుగా పాత పద్ధతిలో యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందజేయాలని, పట్టాదారు పాస్ బుక్ నిబంధనలను సడలింపు చేసి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందజేయాలని అయన కోరారు.

## తహసిల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాలకు మంత్రిచే శంకుస్థాపనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 22 : నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రెటరి రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం డీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ లో ప్రైవేట్ స్కూల్ టీచర్స్ నిరసన

### కూడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్...వెల్లడి

### ప్రిన్సిపల్ రూపరెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ అదాలత్ డి ఈ ఓ.ఆఫీసు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు22(లోకల్ గైడ్ న్యూస్):పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, టీచర్స్ రూపారెడ్డి మరణంకాదు....విద్యావ్యవస్థకు హెచ్చరిక అని నినాదాలు,కూడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూపరెడ్డి ఫ్యామిలీకి సంఘీభావం తెలపడానికి నిరసన ర్యాలీ చేపట్టాం అన్నారు. టీచర్స్ కు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి, తల్లితండ్రుల తర్వాత గురువులనే దైవం లాగా భావిస్తాం. దైవంలాంటి గురువులకే రక్షణ లేకపోతే ఎలా.? ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఒక రోజు స్పందించడం వదిలేయడం కాకుండా కఠిన చర్యలు ఉండాలి. రాబోయే రోజులలో ఏ టీచర్ కు రూపారెడ్డి పరిస్థితి రావద్దంటే తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉండాలి.ప్రైవేట్ పాఠశాలలను కాపాడేందుకు ప్రత్యేక యాక్ట్ ను ప్రభుత్వం తీసుకురావాలి.ప్రైవేట్ స్కూల్స్ తో సహా టీచర్స్ పై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ ఉండేలా చూడాలని తెలియజేశారు.

## ఇడియట్స్ మంచిర్యాల అడ్మినిస్ట్రేషన్ రన్ చేస్తున్నారు...

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కలెక్టరేట్లోఇడియట్స్ అడ్మినిస్ట్రేషన్ రన్ చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.శనివారం జిల్లా కలెక్టరేట్లో వినతిపత్రం ఇవ్వడానికి పలువురు బిజెపి నాయకులతో కలెక్టరేట్లోకి వెళ్తున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులకు ఆయనకు మధ్య తీవ్రవాగ్వివాదం చోటుచేసుకుంది.తామేమైనా గుండాలమా,రౌడీలమా అంటు పోలీసులను ప్రశ్నించారు.సమస్యలున్నాయంటు వినతి పత్రాలకు వెళుతున్న వారిని కూడా కలెక్టరేట్ కార్యాలయంలోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. బయట ఉన్న రౌడీలను గుండాలను గంజాయి గాళ్లను కట్టడి చేయాలి గాని సమస్యలు తెలియజేసేందుకు వచ్చే మాలాంటి నాయకుల పట్ల అనుమతులు లేవంటు అడ్డుకోవడం సరికాదని హెచ్చరించారు.అసలు జిల్లా కలెక్టర్ ఇన్ని సంవత్సరాలుగా ఇక్కడ పనిచేయడం ఏమిటని,ఆయనకు ప్రజల నుండి వచ్చే పన్నులు ద్వారా వేతనాలు వస్తున్నాయా కాంగ్రెస్ నాయకులు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.కలెక్టరేట్ లో అధికారుల పనతీరు సరిగా లేదని,అడ్డుకున్న తీరుపై బిజెపి అంటే ఏమిటో చూపిస్తామంటు సవాల్ చేశారు.22ఎ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలు,తప్పిదాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.తప్పు జరిగిందని ఒప్పుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ జీఓ ల పేరిట పేద మధ్య తరగతి ప్రజల భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు.22ఎ జీఓలో జరిగిన తప్పులు,అక్రమాలపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధ్యత వహిస్తు మంత్రి రాజీనామా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,పురుషోత్తం,కృష్ణ మూర్తి,వెంకటేశ్వర్ రావు,పి వెంకట కృష్ణ,రమణ రావు,కమలాకర్ రావు,అశోక వర్ధన్,ప్రేమ్ సింగ్,స్వప్నరాణి,రఘునందన్,రాజ్ కుమార్,రమేష్,నాగరాజు,సత్యం,ప్రవీణ్,రవి,సుమన్,రాకేష్ రెన్వ,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్ నగర్ మండల వార్డు మేంబర్ పోరం ఉపాధ్యక్షులుగా చాట్ పట రవీందర్ నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆరో వార్డు నెంబర్ మూడవత్ రవీందర్ నాయక్ ను ఫరూక్నగర్ మండల వార్డు మెంబర్ ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రవీందర్ నాయక్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరి పేరున ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యుల సమస్యలను పై స్థాయికి తీసుకెళ్లడానికి నిత్యం కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తీర్చడానికి ప్రాయశక్తుల కృషి చేస్తానని మీడియాకు తెలిపారు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి జయంతి నివాళులు అర్పించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవ, విద్యాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదన్ మోహన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, వెంకట్రాం రెడ్డి, రవీందర్ రెడ్డి, పసుల నరసింహ యాదవ్, పవన్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజా రామేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అరవింద్, కంచుకోట మహేష్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దినేష్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, మల్లారెడ్డి, పెరుమాళ్ రెడ్డి, అల్లం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన నాతరి స్వామి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సీనియర్ నాయకులు ధర్మాజి పెద్ద లింగయ్యను టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి శనివారం పరామర్శించారు.వయస్సు రీత్యా అనారోగ్యం కారణంగా చాలా రోజుల నుండి ఆరోగ్య రీత్యా బాధపడుతున్న ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆయనకు మనోధైర్యం కల్పించారు.ఏమైనా అత్యవసర అవసరాలు ఉంటే తనను సంప్రదించినట్లయితే సకాలంలో ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఆయన వెంట సీనియర్ నాయకులు అసంపల్లి నర్సయ్య,మూర్తి,గుమ్ముల పెద్ద శ్యామ్ గారు తదితరులు ఉన్నారు.

## కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు నీళ్లల్లో పోశారు...

### మంత్రి పొంగులేటి...




నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 22: గత బీఆర్?ఎస్? ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు నీళ్లల్లో పోశారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఆరోపించారు. నగరంలోని రాజీవ్?గాంధీ ఆడిటోరియంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రొసీడింగ్స్? అందజేశారు.పదేళ్ల క్రితం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని.. కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. రాష్ట్రంలో నిజామాబాద్? జిల్లా కే అత్యధికంగా ఇందిరమ్మ ఇళు మంజూరు చేశామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్? కట్టి రూ.కోట్ల నిధులు నీళ్లల్లో పోశారని అన్నారు. కానీ ఏనాడు కూడా పేదవారికి ఇళ్లు కట్టిద్దామని ఆలోచన అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వానికి లేదన్నారు. పేదలకు మాయమాటలు చెప్పి పదేళ్లు పాలన సాగించిన బీఆర్ఎస్ వారి కార్యకర్తలకే పథకాలు అమలు చేసిందన్నారు. ఏడాదికి రెండు లక్షల చొప్పున పదేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టి ఉంటే నేడు రాష్ట్రంలో ఆడబిడ్డలు బాధపడే పరిస్థితి ఉండేది కాదన్నారు.హైదరాబాద్ తర్వాత పెద్దదైన నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో 15 నుంచి 20 రోజుల్లో ఇందిరమ్మ టవర్స్?కు శంకుస్థాపన చేస్తామని పొంగులేటి పేర్కొన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మిగిలిపోయిన మొండి గోడలతో ఉన్న ఇళ్లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తి చేసిందని స్పష్టం చేశారు. 400 ఇందిరమ్మ గృహాలను పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేసిన ఘనత కాంగ్రెస్? ప్రభుత్వానిదన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తహశీల్దార్?, ఆర్డీవో, సబ్? రిజిస్ట్రార్? కార్యాలయాలు పూర్తి శిథిలావస్థకు చేరాయని.. కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని మంత్రి పొంగులేటి అన్నారు. వాటన్నిటికి కొత్త భవనాలు నిర్మించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో 10 కంటే ఎక్కువ స్థలాల్లో కొత్త కార్యాలయాలకు శంకుస్థాపన నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లకు కేవలం రూ.230కే సిమెంటు బస్తా ఇచ్చే విధంగా సిమెంట్ కంపెనీలను ఒప్పించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ఏమాత్రం తగ్గడం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్ల క్రితమే పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి బాటలు వేసిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామన్నారు.పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన జిల్లా నిజామాబాద్ అని పేర్కొన్నారు. అలాగే మహిళలను సంతోషంగా చూడాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలు వారి పేరుతోనే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 ఉచిత కరెంట్?, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ఇలా అనేక పథకాలు అమలు చేస్తూ రానున్న రెండున్నర ఇళ్లలో మరింత ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్?పాల్? సూర్యనారాయణ గుప్తా, డా : ఆర్. భూపతిరెడ్డి, కలెక్టర్? భవేష్? మిశ్రా, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్? తాహెర్?, డీసీసీ అధ్యక్షుడు నగేష్? రెడ్డి, డీసీసీ కార్పొరేషన్? అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్? సభ్యుడు గడుగు గంగాధర్?, సీనియర్? నాయకులు కవితారెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిజామాబాదు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం రెవెన్యూ అంశాలపై, గృహ నిర్మాణ కార్యక్రమాల ప్రగతిపై నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ సంస్థ ఎం.డీ గౌతమ్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఆశిష్ సాంగ్వాన్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం

- భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి
- ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు
- రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం
- నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన
- ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 22: రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు.రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. పట్టణాలు, నగరాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్‌లో ప్రయోగాత్మకంగా టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద కుటుంబాలపై నిర్మాణ భారం తగ్గించడంతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
ఆదివారం - 23-ఆగష్టు - 2026

## రివార్డ్ మేళాలో 90 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలు



సిద్దిపేట ఆగస్ట్ 22 (లోకల్ గైడ్):సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన ఆరు నెలల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సంక్లిష్టమైన కేసుల ఛేదనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించేందుకు శనివారం 'రివార్డ్ మేళా' నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 90 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, శ్లాఘా ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసుల కృషిని గుర్తించి ప్రోత్సహించడమే రివార్డ్ మేళా ప్రధాన ఉద్దేశమన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు మరింత వేగంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, సబ్‌ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లంపల్లి అభివృద్ధికి రూ.21 కోట్ల రహదారి పనులు.. త్వరలో ప్రారంభం



హుస్నాబాద్ ఆగస్ట్22(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో 'పల్లె పల్లెకు పొన్నం అన్న -- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ పంచాయతీ వద్ద ప్రజల సమక్షంలో అధికారులతో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్‌ను మంత్రి ప్రారంభించారు. వన మహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులతో కలిసి ఈత మొక్కలు నాటారు. గ్రామ ప్రజలు సమర్పించిన వ్యక్తిగత, సామాజిక సమస్యలపై అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మల్లంపల్లి గ్రామంలో 382 పెన్షన్లకు నెలకు రూ.8.76 లక్షలు చెల్లిస్తున్నట్లు, 12 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని, 442 కుటుంబాలకు గృహజ్యోతి, 374 కుటుంబాలకు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. 565 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.70.83 లక్షలు, ఎనిమిది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద రూ.40 లక్షలు అందించినట్లు వివరించారు. అలాగే కళ్యాణలక్ష్మి, రుణమాఫీ, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రేషన్ సరఫరా తదితర సంక్షేమ కార్యక్రమాల అమలును వివరించారు.గ్రామంలో జలసిరి కార్యక్రమం కింద ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు, ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంక్‌ను వినియోగించాలని సూచించారు. అర్హులైన వారు ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రజలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రధానమంత్రి సోలార్ ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రూ.21 కోట్లతో రహదారి అభివృద్ధి మల్లంపల్లి గ్రామానికి కీలకమైన కట్కూరు ఎక్స్ రోడ్డు--గొల్లపల్లి--మల్లంపల్లి--మోత్కులపల్లి రహదారి అభివృద్ధికి రూ.21 కోట్లు మంజూరయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే రహదారి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో మధుసూదన్, సర్పంచ్ మ్యాక ఎస్తేరా కొమురయ్య, అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించాలి.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య తాండూరు మండల 3వ మహాసభలు కొండు సాయికుమార్ అధ్యక్షతన జరిగాయి.జిల్లా కార్యదర్శి లింగం రవి హాజరై మాట్లాడుతు రాష్ట్రంలో రోజురోజుకి నిరుద్యోగ యువత పెరిగిపోతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నారు అని అన్నారు.2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,మోదీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తు ఉన్న ఉద్యోగాలను తొలగించే ప్రక్రియకు పూనుకున్నాడని,కులం మతం అనే పేరుతో యువతను పక్కదారి పట్టిస్తు ఎవరిని కూడా వారి హక్కులపై ప్రభుత్వాలను ప్రశ్నించొద్దనే అంశంపై కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు.డ్రగ్స్ గంజాయి మత్తులో విద్యార్థుల్ని టార్గెట్ చేస్తున్నారని,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా డిగ్రీలు చేత పట్టుకొని కోచింగ్ సెంటర్ల చుట్టు తిరుగుతు వాళ్ల సమయం,డబ్బును వృధా చేసుకున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,విద్య వైద్యం ఉపాధి అందరికీ సమానంగా అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్,భయ్య మొగిలి,సాలిగామ సంతోష్,నరాల ప్రహ్లాద్,పట్టి శంకర్,దాసరి లక్ష్మి,తాండూరు సరిత, మంజుల,సుమలత,తార,సరిత,బి లావణ్య,కె లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల స్పెషల్ డ్రైవ్.. 240 సైలెన్సర్లు ధ్వంసం



సిద్దిపేట ఆగస్ట్ 22(లోకల్ గైడ్):సిద్దిపేట పట్టణంలో అధిక శబ్దం వచ్చే మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీస్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో 240 మోడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాహనాల నుంచి తొలగించారు. వాహనాలకు కంపెనీ నుంచి వచ్చిన ఒరిజినల్ సైలెన్సర్లను బిగించిన అనంతరం వాహనాలను విడిచిపెట్టారు.సేకరించిన 240 మోడిఫైడ్ సైలెన్సర్లను శనివారం సిద్దిపేటలోని బిజేఆర్ చౌరస్తా వద్ద సీపీ రష్మి పెరుమాళ్ సమక్షంలో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. అధిక శబ్దం కారణంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ఆసుపత్రుల పరిసరాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే మోడిఫైడ్ సైలెన్సర్లను వాహనాలకు బిగించవద్దని సూచించారు. ఇకపై జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, పటాకుల శబ్దం వచ్చేలా సైలెన్సర్లను మార్పులు చేసిన వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించవద్దని మెకానిక్‌లకు సూచించిన సీపీ.. అనధికారికంగా పోలీస్ సైరన్‌లను వినియోగించే వారిపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. మోడిఫైడ్ సైలెన్సర్లు లేదా అనధికారిక పోలీస్ సైరన్‌ల వినియోగంపై సమాచారం ఉంటే ఫొటోతో సహా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ 8712667410 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సిగ్నల్ జంప్ చేయడం ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉందని సీపీ సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని, దగ్గరి ప్రయాణమైనా హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు, సిద్దిపేట త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసు విచారణలో కానిస్టేబుల్ షకీల్‌కు అరుదైన గుర్తింపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండ టూటౌన్ పోలీస్ కానిస్టేబుల్ షకీల్ ను తెలంగాణ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీపీ) సందీప్ శాండిల్యా అభినందించారు.డ్రగ్స్ కేసు సాధనలో షకీల్ చాకచక్యంగా వ్యవహరించినారు.సమర్థవంతమైన నైపుణ్యానికి , తెలంగాణ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్... నగదు బహుమతి అందజేశారు.కార్యదీక్ష, ఉత్తమ పనితీరుకు పోలీస్ శాఖ ప్రోత్సాహం... అందించింది.తెలంగాణ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీపీ) చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు, పురస్కారం అందుకున్నారు.ఉన్నతాధికారి గుర్తింపుతో పోలీస్ విభాగంలో షకీల్‌కు ప్రత్యేక ప్రశంసలు, అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## మహాదేవపూర్ మండలంలో నూతన ఓటర్ల జాబితాపై అవగాహన సదస్సు



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని ఎడపల్లి, కుదురుపల్లి, మేట్పల్లి, కాళేశ్వరం, పలుగుల, చంద్రుపల్లి, మరియు అన్నారం గ్రామాల్లో శనివారం నూతన ఓటర్ల జాబితాపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.గతంలో చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓట్ల తొలగింపు మరియు కొత్త ఓట్ల నమోదు పూర్తయిన తర్వాత సంబంధిత అధికారులు నూతన ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పేర్లు కొత్త లిస్టులో సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవడంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ అవగాహన సదస్సులో మహాదేవపూర్ మండల మాజీ సర్పంచ్ శ్రీపతి బాపన్న నియోజకవర్గ మాజీ మహిళా అధ్యక్షురాలు గీత, అన్నారం సర్పంచ్ ప్రభాకర్, పలుగుల మాజీ సర్పంచ్ మాడెం లక్ష్మయ్య, గౌరవ వార్డు సభ్యులు నీట్టూరి మహేష్, జిల్లాల సంతోష్, నాగేందర్లు పాల్గొన్నారు.అలాగే గ్రామాల్లో జాబితా సరిచూసే ప్రక్రియను వేగవంతం చేసేందుకు బి.ఎల్.ఎ లు బర్ల, ఆరుట్ల పవన్, కుమార్, భాస్కర్, కిరణ్, మొండయ్య, సుంకే, మధు, శ్రీను, రాజేందర్, గోమాస సంతోష్, నిట్టూరి సాయి కిరణ్, బడికేల మహేందర్లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా 'మాక్ పోలింగ్'




భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ మరియు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ పోలింగ్‌లో మొత్తం 720 మంది విద్యార్థి, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.స్కూల్ పీపుల్ లీడర్ 5 గురు పోటీపడగా 10వ తరగతి విద్యార్థి +. అశ్విత్ తన సమీప అభ్యర్థి ూ. రాహుల్‌పై 2 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించారు.అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ 5 గురు పోటీపడగా, 10వ తరగతి విద్యార్థిని సి ఎచ్ ఆమని తన సమీప అభ్యర్థి జి సుస్మితపై 70 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికైన విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్ అభినందనలు తెలిపి ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత కీలకమైన బాధ్యత. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా దేశాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి. విద్యార్థులు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి అవినీతి రహిత సమాజాన్ని నిర్మిస్తూ సుపరిపాలన అందించాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయోత్సవాలు జరుపుకున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి కరెంటు లైన్ అడ్డు వస్తున్న 11 కెవి లైన్ ను ఇటు సమస్యను



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (లోకల్ గైడ్) సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డులో లో వోల్టేజ్ కరెంటు సమస్య ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి కరెంటు లైన్ అడ్డు వస్తున్న 11 కెవి లైన్ ను ఇటు సమస్యను పరిష్కరించాలని వివరించగా కరెంట్ ఏఇ తో ఎనిమిదవ వార్డులో స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తిరిగి సమస్యలను దగ్గర ఉండి చూపించి వివరించి చెప్పడం జరిగింది. ఈ సమస్యను అధిగమించాలంటే ట్రాన్స్ఫారం 15 రోజుల్లో ఏర్పాటు చేస్తానని, 11 కెవి షిఫ్టింగ్ రేపటి నుండి పనులు ప్రారంభిస్తామని ఏ ఇ కిషోర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ సిబ్బంది సుధాకర్, చెన్నూరు రవి, దండుగుల ఐలయ్య, రేగుల ధర్మయ్య, కావ్వంపల్లి శ్రీను వార్డు ప్రజలు, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒక్క ఫోటో వేయి పదాల భావాన్ని తెలియజేస్తుంది డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ పరితోష్ పంకజ్




లోకల్ గైడ్/ సంగారెడ్డి:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో ఫోటో జర్నలిస్ట్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు ఫోటో జర్నలిస్టులందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఒక ఫోటోను చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మెదులుతాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో ఛాయాచిత్రాలను ఎండనక, వాననక నిరంతరం వృత్తి పట్ల అంకితభావంతో ఫోటో జర్నలిస్టులు చిత్రీకరిస్తున్నార ని, సమాజ సేవలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఫోటోలు తీసి, అనంతరం ఫోటో ల్యాబ్‌కు వెళ్లి వాటిని ప్రింట్ చేయించుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయాచిత్రాలు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, అవి మరింత స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు.ఒకే ఫోటోను ఒక్కొక్కరు ఒక్కో విధంగా అర్థం చేసుకుంటారని, ఒక్క ఛాయాచిత్రం ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల సందర్భాలు ఎన్నో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. నేటి కాలంలో వార్తాపత్రికల్లో ఫోటోకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఫోటోను చూసి ఆ వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలు, విషయాలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు.ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా ఫోటోలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఫోటో జర్నలిస్టులు ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి అంశాలను కూడా తమ కెమెరాల్లో బంధించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని ఛాయాచిత్రాల ద్వారా అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లోని ఫోటోలను చూస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్లముందు ఫ్లాష్‌బ్యాక్‌లా కనిపించాయని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శనలో ఉన్నాయని, వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఫోటో ఎంతో సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను కొనసాగించాలని సూచించారు.అనంతరం అతిథుల చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు, జర్నలిస్టులు, విద్యార్థులు తిలకించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, కౌన్సిలర్ జగన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, టి జి ఓ జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్,జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మురళీ, ఫోటో జర్నలిస్టులు పవన్, సాయి చంద్, కృష్ణ, సతీష్, సంతోష్, కృష్ణ, హరి, రాజ్ కుమార్, చిరంజీవి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ వన్-టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థుల అవగాహన సదస్సు, దాతల సహకారంతో ఆట దుస్తుల పంపిణీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ, నల్గొండ కె. శివరాం రెడ్డి మార్గదర్శకత్వంలో శనివారం నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు లో ఉన్న రెడ్డి హాస్టల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సును నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:డిఎస్పీ కె శివరాం రెడ్డి , ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , హాస్టల్ యాజమాన్యం, సుమారు 400 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పీ కె శివరాం రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ

### 1. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

ప్రస్తుతం ప్రతి విద్యార్థి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. సైబర్ నేరగాళ్లు ఫేక్ ఐడిలతో పరిచయం చేసుకొని అమ్మాయిలను, అబ్బాయిలను మోసం చేస్తున్నారు. తెలియని వ్యక్తులకు మీ ఫోటోలు, వీడియోలు పంపవద్దు. వాటిని మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారు.ఓటీపీ, బ్యాంక్ పాస్వర్డ్ ఎవరికీ చెప్పవద్దు. ఓఎల్ఎక్స్, ఉద్యోగం పేరుతో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దు.సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేసి సైబర్ క్రైమ్ , గోవ్ .ఇన్ లో ఫిర్యాదు చేయాలి.2. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:ఈ మధ్య కాలంలో కళాశాలల చుట్టుపక్కల కొందరు గంజాయి, వైట్నర్, కూల్ లిప్, స్పాస్మో ప్రాక్సివాన్ ప్లస్ టాబ్లెట్లను అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ టాబ్లెట్లు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడం నేరం. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది, చదువు నాశనం అవుతుంది. గంజాయి కొనడం, అమ్మడం, దాచడం ఎన్డీపీఎస్ చట్టం కింద 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది. మీ దృష్టికి ఎవరైనా అమ్మేవారు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి, మీ వివరాలు గోప్యంగా ఉంచుతాము.3. బాలల రక్షణ, ఫోక్సో చట్టం, షీ టీం:చిన్న పిల్లలు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ తెలుసుకోవాలి. 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు చేయకూడదు, చేయించకూడదు. ఎవరైనా వేధిస్తే, ఈవ్ టీజింగ్ చేస్తే భయపడవద్దు. వెంటనే 112, 1098 చైల్డ్ లైన్, షీ టీం నల్గొండ కి కాల్ చేయాలి.4. రోడ్డు భద్రత - ట్రాఫిక్ నియమాలు:18 ఏళ్ళు నిండకుండా వాహనం నడపకూడదు.ట్రిపుల్ రైడింగ్ చేయకూడదు.తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ఎంతో మంది ప్రాణాలు పోతున్నాయి.5. క్రమశిక్షణ:ర్యాగింగ్ చేయడం, రౌడీలతో తిరగడం, గొడవలకు వెళ్లడం వల్ల మీ భవిష్యత్తు నాశనం అవుతుంది.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు, వారి కలలను నిజం చేయండి అని సూచించారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఇన్స్పెక్టర్ సమాధానాలు తెలిపారు.చివరిలో విద్యార్థులకు అవగాహన కల్పించే కరపత్రాలు, హెల్ప్ లైన్ నంబర్లతో కూడిన పోస్టర్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం ఫోటోలు, వీడియో తీయడం జరిగింది.హెల్ప్ లైన్ నంబర్లు:ఒక్క నంబర్ 112 కి కాల్ చేస్తే చాలు - పోలీస్, ఫైర్, అంబులెన్స్ మూడు సేవలు వస్తాయి.డయల్ 112 యొక్క ముఖ్య ఉద్దేశాలుఒకే నంబర్ తో అన్ని అత్యవసర సేవలు 24 గంటలు - 365 రోజులు పనిచేస్తుంది కాల్ చేసిన 10-15 నిమిషాల్లో సంఘటనా స్థలానికి పోలీస్ వస్తారు మీరు ఉన్న లొకేషన్ ఆటోమేటిక్ గా పోలీస్ కంట్రోల్ రూమ్ కి తెలుస్తుంది పూర్తిగా ఉచితం - సిమ్ లేకపోయినా, నెట్వర్క్ లేకపోయినా కూడా 112 కి కాల్ చేయవచ్చుఎప్పుడు 112 కి కాల్ చేయాలి?పోలీస్ అవసరం ఉన్నప్పుడు: దొంగతనం, కొట్లాట, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నప్పుడు, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడుఅగ్ని ప్రమాదం జరిగినప్పుడు: ఇంట్లో, కాలేజీలో, ఎక్కడైనా మంటలు వచ్చినప్పుడువైద్య సహాయం కోసం: ఎవరికైనా యాక్సిడెంట్ అయి రక్తస్రావం అవుతున్నా, గుండెపోటు వచ్చినా, పాము కరిచినా, డెలివరీ ఎమర్జెన్సీ ఉన్నామహిళా, బాలల రక్షణ కోసం: ఎవరైనా వేధిస్తున్నా, కిడ్నాప్ చేస్తున్నా, బాల్య వివాహం జరుగుతున్నా సమస్య ఏదైనా ఒక్కటే డయల్ 112అవగాహన కార్యక్రమ అనంతరం విద్యార్దులకి ఆట దుస్తులని నల్గొండ డి. ఎస్. పి కె శివరాం రెడ్డి గారి చేతుల మీదుగా అందచేయడం జరిగినది.

## లోక్ అదాలత్ లతో సమ న్యాయంజడ్జి దుర్గం గణేశ్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (లోకల్ గైడ్)లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కక్షిదారులు వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇరు వర్గాలు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్లు రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి- సత్యనారాయణ దంపతులతో పాటు రిటైర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఖాలిక్, నర్సయ్య లను జడ్జి దుర్గం గణేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ఏజీపీ దూడం ఆంజనేయులు, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు, పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, కోడం అజయ్, బోయిని భూమయ్య, జోగుల రమేష్ , రుద్రారపు నర్సయ్య, గుడ్ల వెంకటేష్, వేముల స్నేహ, మాడూరి పృథ్వీ, బొబ్బిలి శ్యామ్, మందల రమేష్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 48 గంటల దీక్షలకు గ్రామపంచాయతీ కార్మికుల సమాయత్తం

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన సింగరేణి మండల గ్రామపంచాయతీ కార్మికులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 22 (లోకల్ గైడ్ ) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 24, 25 తేదీల్లో ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న 48 గంటల దీక్షల్లో పాల్గొంటామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) సింగరేణి మండల కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా జీవో నంబర్ 51లోని మల్టీపర్పస్ విధానం కారణంగా తీవ్ర పని భారాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జీవో నంబర్ 51ను సవరించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండో పీఆర్సీలో గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కల్పించాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. కార్మికుల వేతనాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, అక్రమంగా తొలగింపులకు గురవుతున్న కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించే సర్పంచులపై చర్యలు తీసుకోవాలని, పని భారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని నరేంద్ర డిమాండ్ చేశారు.ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే 48 గంటల దీక్షలను విజయవంతం చేయడానికి గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.వినతిపత్రం సమర్పించిన వారిలో మండల కార్యదర్శి ఎస్. నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు బోళ్ల కొమరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆధర్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ యాజమాన్యం తీరుపై విద్యార్థుల ఆగ్రహం..

## ఎమ్మెల్యేను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు



లోకల్ గైడ్/ సంగారెడ్డి:ఎం ఎన్ ఆర్, విద్యాసంస్థ యాజమాన్యం తమకు అన్యాయం చేస్తోందంటూ పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఆశ్రయించారు. విద్యార్థులను ఎం ఎన్ ఆర్, లో చేర్పించే సమయంలో యాజమాన్యం చెప్పిన విధంగానే ఫీజు చెల్లించి అడ్మిషన్లు తీసుకున్నామని తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వివరించారు.అయితే నెల రోజుల పాటు తరగతులు నిర్వహించిన అనంతరం తమ విద్యార్థుల సర్టిఫికెట్లు ఫేక్ అని యాజమాన్యం పేర్కొంటోందని వారు ఆరోపించారు. ఈ విషయంపై విద్యార్థులు యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బందితో బయటకు పంపించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా విద్యార్థులు తిరిగి విద్యాసంస్థలో కొనసాగాలంటే మరో రూ.2 లక్షల ఫీజు చెల్లించాల్సిందేనని, లేదంటే విద్యాసంస్థలోకి అనుమతించబోమని యాజమాన్యం చెబుతోందని తల్లిదండ్రులు ఆరోపించారు. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వివరాలను తెలుసుకుని, యాజమాన్యం సూచించిన విధంగానే ఫీజు చెల్లించిన తర్వాత మళ్లీ రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో తమ పిల్లల చదువుకు నష్టం కలగకుండా న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు.వారి సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే ఎం ఎన్ ఆర్, యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అన్యాయం జరగకూడదని, వారి విద్యకు ఆటంకం కలగకుండా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు సోమవారం ఎంఎన్ఆర్, యాజమాన్యం తనను కలవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యను పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు.

## ప్రశాంత్ కాలనీలో నీటి కోతపై తీవ్ర ఆగ్రహం

రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): శివరాం పల్లి లోని ప్రశాంత్ కాలనీలో నీటి సరఫరాపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలనీలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీటిని విడుదల చేస్తూ.. మరికొన్ని బస్తీలకు నీరు సరఫరా కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచినీటిని సరఫరా చేసే లైన్‌మన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, కొందరి మాటలు విని వారికి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని మండిపడుతున్నారు.గతంలో ఈ లైన్‌మన్ కొందరి వద్ద డబ్బులు తీసుకుని గంటల తరబడి వారికి మంచి నీటిని సరఫరా చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు.ప్రజలందరికీ సమానంగా నీటి సరఫరా చేయాల్సిన అధికారులు.. సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి లైన్‌మన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే సమస్య పరిష్కారం కోసం పై అధికారులకు పిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరించారు.

## మంత్రి కొండ సురేఖ ఆత్మ విమర్శ చేసుకోవాలి..

## ఒకవైపు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పదవిని అనుభవిస్తూనే

మరోవైపు ఆమె కూతురు కొండ సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ ఖండించకపోవడం చాలా విచారకరం

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (లోకల్ గైడ్ )హైదరాబాదులోని అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద సహచర ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూకూతురు వాక్యాలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండ సురేఖ బుకాయించడం సరికాదన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి చేసిన వీరోచిత పోరాటం ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాల ఫలితంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవిని కట్టబెడితే ఆ పదవిని అనుభవిస్తూనే మరోవైపు ముఖ్యమంత్రి పై, ఆయన సోదరులపై కొండ సురేఖ కుటుంబం విమర్శలకు దిగడం పట్ల ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. నిద్రాహారాలుమాని సుశిక్షితులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన కష్టార్జితం వల్ల, మరోవైపు ఎన్నో అవమానాలు, నిర్బంధాలను, కఠినమైన జైలు జీవితాలను అనుభవించిన రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నగ్నసత్యాన్ని ఎవరు కాదనలేరన్నారు. ఎంతోమంది అర్హులు ఉన్నప్పటికీ సీనియర్ నాయకురాలిగా గుర్తించి బీసీ మహిళగా క్యాబినెట్ మంత్రిగా కొండ సురేఖకు అవకాశం కల్పిస్తే, ఆమె చేసే రాజకీయం చూస్తుంటే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల మనసులు ఎంతగానో గాయపడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కూతుర్లు, కుమారులు చేసే పనులకు తల్లిదండ్రులు బాధ్యత వహించడం సహజమనే కనీస సాంప్రదాయాలకు కొండా సురేఖ తిలోదకాలు ఇస్తోందని అన్నారు. అలాంటిది ఏకంగా సీఎం పైనే తీవ్రమైన విమర్శలకు దిగిన తన ఇంట్లోనే ఉంటున్న తన కూతురు వాక్యలను ఎందుకు ఖండించడం లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు సురేఖను ప్రశ్నించారు. ఇది ఎక్కడి సాంప్రదాయమని అన్నారు.ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ రామచంద్రూ నాయక్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల పునరుద్ధరణకు

## విద్యార్థుల హరిత యజ్ఞం.. 1500 సీడ్ బాల్స్ చల్లివేత



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు శనివారం అటవీ ప్రాంతంలో భారీ ఎత్తున సీడ్ బాల్స్ (విత్తన బంతులు) చల్లారు. పాఠశాల ఎన్జీసీ ఇంచార్జి ఉపాధ్యాయులు బి. ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో, ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ సహకారంతో గత ఏప్రిల్‌లో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన దాదాపు 1500కు పైగా సీడ్ బాల్స్‌ను అడవిలో విసిరారు.అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ రవి మరియు సిబ్బంది సహకారంతో వృక్ష సాంద్రత తక్కువగా ఉన్న ప్రాంతాన్ని ముందస్తుగా గుర్తించి, అక్కడ చింత, సీతాఫలం, రేగు, తునికి చెట్లకు సంబంధించిన విత్తన బంతులను చల్లారు.విద్యార్థుల్లో చిన్నతనం నుంచే పర్యావరణంపై బాధ్యత, స్పృహ పెంచే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సైన్స్ ఉపాధ్యాయులు బి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అడవుల ప్రాముఖ్యతను, ఒక్కో వృక్షంలోని ఔషధ గుణాలను (మెడిసినల్ వాల్యూస్) విద్యార్థులకు రేంజ్ ఆఫీసర్ రవి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి. రాజిరెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు. వీరితో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర (సిరోంచ) సీవీ రామన్ డిగ్రీ కాలేజీ నుంచి బొటానికల్ టూర్‌కు వచ్చిన విద్యార్థులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ షిండే, తిరుపతి రెడ్డి కూడా పాల్గొని విత్తన బంతులు చల్లడం విశేషం. అనంతరం అందరూ పర్యావరణ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## కనుల పండుగగా శ్రీరామ హృదయ కలశయాత్ర




ఖమ్మం : శనివారం నాడుపరమహంస పరివ్రాజకా చార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ జన్మదిన దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా శ్రీ రామ హృదయ కలశ యాత్ర జడ్పీ సెంటర్ జమ్మిబండ శ్రీ స్థంబాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి పారువేట ప్రాంతం నుండి ప్రారంభమై కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు కోలాటం నృత్యాలతో కొనసాగింది . రాముని మదిలో నింపండి రాముని మదిలో చేరండి అంటూ నగర సంకీర్తనలు చేస్తూ భక్తుల చెంత చేరి వారి స్పర్శ తో పునీతమైన ఈ కలశ యాత్ర అనేక భక్తుల నడుమ వేద పండితులు మంత్రిత్వముతో , చిన్నారుల నృత్యాలు , హరిదాసులు తో , భజన బృందం సభ్యులతో రథయాత్రగా బయలుదేరిందని జీయర్ సంస్థల ముఖ్యసలహాదారు ఎర్నేని రామారావు , వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అన్ని మండలాలు , గ్రామాలు , తండాలు ప్రజలు , వికాస తరంగణి సభ్యులు పాల్గొన్నారు .

## కోకాపేట్‌లో మలబార్ గోల్డ్

## డైమండ్స్ గ్రాండ్ ఎక్స్‌క్లూజివ్ డైమండ్ షో

ఆగస్టు 22 నుంచి 30 వరకు ప్రత్యేక ప్రదర్శన.. కొత్త ప్రీమియం డైమండ్ కలెక్షన్ ఆవిష్కరణ



కోకాపేట ఆగస్టు 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)వజ్రాభరణాల ప్రియులకు మలబార్ గోల్డ్ ఽ డైమండ్స్ ప్రత్యేక కానుకను అందిస్తోంది. కోకాపేట్‌లోని మలబార్ గోల్డ్ ఽ డైమండ్స్ షోరూమ్‌లో ఆగస్టు 22 నుంచి 30 వరకు గ్రాండ్ ఎక్స్‌క్లూజివ్ డైమండ్ షో నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అత్యంత ఆకర్షణీయమైన ప్రీమియం డైమండ్ కలెక్షన్‌తో పాటు, తాజాగా రూపొందించిన ప్రత్యేక డైమండ్జ్యువెలరీకలెక్షన్‌నువినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ ప్రత్యేక ప్రదర్శనలో ఆధునిక డిజైన్లు, అత్యున్నత నైపుణ్యంతో రూపొందించిన ఆభరణాలు, ప్రత్యేకమైన ప్రీమియం డైమండ్ కలెక్షన్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రతి డిజైన్‌లో ప్రత్యేకతను, ప్రతి వజ్రంలో మెరుపును ప్రతిబింబించేలా కొత్త కలెక్షన్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజులు, వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలతో పాటు వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఎంపిక చేసుకునేలా వివిధ డిజైన్లలో డైమండ్ ఆభరణాలను అందుబాటులో ఉంచారు. కొత్తగా లాంచ్ చేసిన ప్రీమియం కలెక్షన్‌ను తొలిసారిగా వీక్షించి, తమకు నచ్చిన ఆభరణాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఈ షో ద్వారా లభించనుంది.




కస్టమర్ల విశ్వాసమే తమకు అతిపెద్ద బలమని పేర్కొంటున్న మలబార్ గోల్డ్ ఽ డైమండ్స్, వారి కోసం ఈ ప్రత్యేక డైమండ్ షోను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. వజ్రాల వైభవాన్ని మరింత దగ్గరగా ఆస్వాదించేందుకు నగరంలోని డైమండ్ ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.ఆగస్టు 22 నుంచి 30 వరకు మాత్రమే జరిగే ఈ గ్రాండ్ డైమండ్ షోకు కోకాపేట్ మలబార్ గోల్డ్ ఽ డైమండ్స్ షోరూమ్ వేదిక కానుంది. తమ కలల వజ్రాన్ని ప్రత్యేక క్షణాల కోసం ఎంపిక చేసుకునేందుకు కస్టమర్లకు ఇది మంచి అవకాశంగా నిలవనుంది.

## సరదాగా.. కాసేపు..

## జర్నలిస్ట్ కేపీ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే వేళ్లపల్లి శంకర్..

కోడలు వివాహానికి ఆహ్వానం..

ఆత్మీయ అతిథికి జర్నలిస్ట్ కేపీ స్వాగతం



(లోకల్ గైడ్ )జర్నలిస్ట్ కేపీ.. ఈ పేరు వింటే ఎమ్మెల్యే శంకర్ కు ఎంతో అభిమానం.. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. పేరు వింటేనే జర్నలిస్టు కేపీకి మరపురాని అనుబంధం.. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు మిత్రులు ఒకరినొకరు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తన మేన కోడలి వివాహాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా ఆహ్వానం పలికేందుకు జర్నలిస్టు కేపీ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతోపాటు ఆయన సతీమణి శ్యామల, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ప్రేమ పూర్వకంగా ఎమ్మెల్యేను పలకరించారు. ఎమ్మెల్యే కూడా వారిని ఆత్మీయంగా పలకరించి తన కోడలి వివాహానికి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించారు. పూర్వం నుంచి మిత్రులుగా ఉన్న ఈ ఇద్దరి కలయిక ఆసక్తిని కలిగించింది. ఒకరినొకరు ప్రేమగా



పలకరించుకోవడం ఆకట్టుకుంది. మంచి మిత్రులుగా పేరు పొందిన ఈ ఇద్దరి కలయిక ఎప్పుడు ప్రత్యేకమే. జర్నలిస్ట్ కేపీ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే శంకర్ కొద్దిసేపు సరదాగా కాలక్షేపం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ చందు నాయక్, మాజీ ఉప సర్పంచ్ సీతారాం తదితరులు ఉన్నారు.





Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\